తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
18, జూన్, 2026

# ఉదండాపూర్ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**
**- ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం**
**- కలెక్టర్ ఖుష్బూ గుప్తా**





**జడ్చర్ల, జూన్ 17 (జనంసాక్షి):** ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములు కోల్పోయి, నష్ట పోయిన నిర్వాసిత రైతులందరికీ న్యాయం చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడుతో కలిసి ఏర్పాటు చేసిన నిర్వాసిత రైతు ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న ప్రతి నిర్వాసిత రైతు సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి, అర్హులైన వారందరికీ పరిహారం మరియు పునరావాస ప్యాకేజీలు అందేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కోర్టు కేసులు తదితర సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతులకు పరిహారం అంద లేదని మా దృష్టికి వచ్చింది. వారు ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఇప్పటికే 90 నుండి 95 శాతం కుటుంబాలకు ప్యాకేజీలు అందజేశాం. మిగిలిన వారిని కూడా మానవతా దృక్పథంతో ఆదుకుంటాం" అని తెలిపారు. గత ప్రభుత్వం పరిహారం చెల్లింపులో చూపిన అలసత్వాన్ని సరిదిద్ది, పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రిజర్వాయర్ పనులను పూర్తి చేసి, రాబోయే ఏడాదిన్నర కాలంలో ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు రైతులు తమకు సహకరించాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వాసిత కుటుంబాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం అందజేస్తా మని చెప్పారు. ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు మాట్లాడుతూ ఇటీవల సోమశిలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు, పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, సంబంధిత శాఖల అధికారులు మరియు పెద్దసంఖ్యలో నిర్వాసిత పాల్గొన్నారు.

# 507 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి

**- రైతులకు 846.00 కోట్ల రూపాయలు చెల్లింపు**
**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 17 (జనంసాక్షి):** 507 కొనుగోలు కేంద్రా ల్లో ధాన్యం కొనుగోలు పూర్తి అయి నట్లు... మిగతా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ముగింపు దిశలో ఉన్నా యని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 93,950 మంది రైతుల నుంచి,4,10,166.480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొను గోలు చేసి, 81,301 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 846.00 కోట్లు జమచేశామన్నారు. మంగళవారం వరకు 507 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేశామన్నారు. రైతులు అధైర్య పడోద్దని, ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలుకు సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# అక్రమంగా తరలుతున్న ఆర్డీఎస్ జలాలు

**- కర్ణాటక తీరుపై తెలంగాణ రైతుల ఆగ్రహం**





**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 17 (జనంసాక్షి):** తుంగభద్ర నదిపై నిర్మించిన రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ ఆనకట్టలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తమ వాటా కంటే ఎక్కువ నీటిని తరలి స్తున్నాయని, దీనివల్ల జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆయకట్టుకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తీవ్రస్థాయిలో ఫిర్యాదులు చేసింది.

తుంగభద్ర నదిపై నిర్మించిన రాజోలిబండ డైవర్షన్ స్కీమ్(ఆర్డీఎస్) ఆనకట్టను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్ బిశ్వాస్, సభ్యుడు కేకే జాంగిడ్‌లు కర్ణాటక, తెలంగాణ, ఏపీ ఇంజనీర్లతో కలసి మంగళ వారం పరిశీలించారు. నీటి వాటాలు, వినియోగంపై మూడు రాష్ట్రాల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షిం చారు. ఎగువ రాష్ట్రం కర్ణాటక మా వాటా నీటిని అడ్డుకుంటోంది,మాకు సగం వాటా నీరు కూడా రావడం లేదు. ఆయకట్టు పొలాలు బీడుగా మారుతున్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు' అంటూ తెలంగాణ ప్రభుత్వం కేఆర్ఎంబీకి చేసిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీ లు జరిగాయి. ఆర్డీఎస్ వాటా జలాలు, ఆధునికీ కరణ పనులు, తదితర అంశాలపై కేఆర్ఎంబీ బోర్డు చైర్మన్ కర్ణాటక, తెలంగాణ, ఏపీ ఇంజనీర్లతో చర్చించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీం జోగులాంబ గద్వాల జిల్లా లోని నీటి పారుదల ప్రాజెక్టు,దీనిని సంక్షిప్తంగా RDS అంటారు. దీనిని కర్ణాటక, ఒకప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఉమ్మడిగా తుంగభద్ర నది పై కర్ణాటకలోని రాయచూర్ జిల్లాలో నిర్మించారు. ఈ ప్రాజెక్టు ఒక కాలువ ద్వారా గద్వాల, అలంపూర్ ప్రాంతాలలోని 87,500 ఎకరాలకు సాగునీరు అందించడానికి ఏర్పాటుచేశారు. ఈ ప్రాంతాలలోని కాలువల పునర్నిర్మాణానికై గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం లోని రాజోలి గ్రామ సమీపాన, తుంగభద్రకు దక్షిణాన ఉన్న కర్నూలు జిల్లాలోని సుంకేసుల బ్యారేజిలోకి స్లూయిస్ రంధ్రాల ద్వారా నీటిని మళ్ళించారు. కాలువల నిర్మాణం పూర్తయ్యాక రంధ్రాల పూడ్చివేతకు ప్రాజెక్టు అధికారులు ప్రయత్నిస్తే రాయలసీమ ప్రాంతపు రాజకీయనాయకులు, రైతులు అడ్డుకున్నారు. నాటి నుండి నేటి వరకు ఇరుప్రాంత రైతుల మధ్య ఈ సమస్య, సమస్యేగా కొనసాగుతూనే ఉంది. నీటి దోపిడీ ఆరోపణల కర్ణాటక తన ఎగువ ప్రాంతంలో అక్రమంగా నీటిని మళ్లించడం మరియు ఆనకట్ట వద్ద గేట్లు, కాలువల ద్వారా నీటిని వృథాగా దిగువకు వదిలేయడంతో తెలంగాణకు రావాల్సిన కనీస నీరు అందడం లేదు. రాయలసీమ రైతుల కరువు, వలసలను పూర్తిగా నివారించాలంటే తుంగభద్రపై గుండ్రేవుల జలాశయం నిర్మాణమే ఏకైక మార్గమని, ఆ దిశగా నిర్ణయం తీసుకోవాలని ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్ట్ డీఈఈ రామకృష్ణ,కేఆర్ఎంబీ చైర్మన్ బిశ్వాస్‌ను కోరారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- డిఎంహెచ్‌వో లలితా దేవి**



**పుల్కల్, జూన్ 17(జనంసాక్షి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ లలితా దేవి అన్నారు. బుధ వారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ చేశారు. అలాగే పక్కనే నూతనంగా నిర్మించిన పిహెచ్‌సి భవనాన్ని పరిశీలించారు. మౌలిక వసతుల సదుపాయాలు విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో మాట్లాడి మరింత మెరుగుపరిచాలని సూచించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచనల మేరకు రోగులకు మరింత మెరుగైన చికిత్స అందించడం కోసం తొందర్లోనే నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. ఆసుపత్రిలో రోగుల రికార్డు, ఔషధ నిల్వలు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. రోగు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్య త వైద్యాధికారిపై ఉందని డాక్టర్ శ్వేతకు సూచించారు. అనంతరం గొంగులూరు ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీ లించి బాలింతలు, గర్భిణీలు, శిశువులకు వేస్తున్న టీకాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వెంట వైద్యాధి కారులు, సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఉన్నారు.

# మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడకం తగ్గించాలి



**తూప్రాన్ జూన్ 17(జనంసాక్షి):** మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ తెలిపారు మండలంలోని గుండ్రెడ్డిపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి కె దేవకుమార్ గారు హాజరై రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు యూరియా ఆన్ లైన్ బుకింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి మరియు దానిని ఎలా పెంచుకోవాలో వివరించారు. రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, ఫార్మర్ రిజిస్ట్రేషన్ అవశ్యకత గురించి,పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు ఏ డి ఏ వినయ్ విన్సెంట్, ఏవో యాదగిరి, వందన, ఏ ఇ వో లక్ష్మీ మరియు గుండ్రెడ్డి పల్లి క్లస్టర్ పరిధిలో సర్పంచులు రైతులు పాల్గొన్నారు.

# మెదక్ లో ఘనంగా అయ్యప్ప స్వామి రజతోత్సవ వేడుకలు..



**మెదక్, జూన్ 17 (జనంసాక్షి):** అయ్యప్ప స్వామి ఆశీస్సు లతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరు పతిరెడ్డి ఆకాంక్షించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న రజతోత్స వ వేడుకల్లో బుధవారం పాల్గొన్న ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొం దించడంతో పాటు యువతలో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుతాయని అన్నారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థిం చారు. అనంతరం ఆలయ అర్చకులు వైద్యరాజు పంతులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధి కోసం రూ.2 లక్షల 11 వేల నగదు విరా ళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు అక్కిరెడ్డి. కృష్ణారెడ్డి, మాణిక్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి.ఉదయ్‌కుమార్, దీపక్ కుమార్,కాజా సోయల్ మొహియుద్దీన్,ఏడుపాయల దేవ స్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్,పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సాంగు. స్వామి, చంద్రమోహన్ గౌడ్,మాయ మల్లేశం, జగదీష్, ఇందాద్, సాయి,ఇస్మాయిల్,గంజి నవీన్, ప్రసాద్,కిరణ్ గౌడ్,వినయ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

**- రూ. 9.12 లక్షల నిధులు మంజూరు**
**- వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి**

**వనపర్తి బ్యూరో, జూన్ 17 (జనంసాక్షి):** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు 9కోట్ల 12 లక్షలు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంజూరు చేయించారు. ఈ నిధులలో గ్రామపంచాయతీ భవనాలు అంగన్వాడి కేంద్రాలు,విలేజ్ ఆర్గనైజేషన్ వ్యవసాయ గిడ్డంగుల మహిళా శక్తి భవనము వర్క్ షెడ్డు భవనాల నిర్మాణాల కోసం నిధులు మంజూరు అయ్యాయి.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి 9 కోట్ల 12 లక్షల రూపాయల నిధులను నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం మంజూరు చేయించారు.ఈ నిధులలో 10 గ్రామ పంచాయతీ భవనాలు ఒక్కో దానికి రూ.20 లక్షలు మొత్తం రూ. 2 కోట్లు 11 అంగన్‌వాడీ కేంద్రాలు: 132.లక్షలు (ఒక్కో దానికి రూ.12 లక్షలు) 30 విలేజ్ ఆర్గనైజేషన్ భవనాలు రూ.300 లక్షలు (ఒక్కో దానికి రూ.10లక్షలు) 8 వ్యవసాయ గిడ్డంగులు (స్టోరేజ్ గోదాముల) నిర్మాణం కోసం రూ 240 లక్షలు (ఒక్కొక్క దానికి రూ.30 లక్షలు)



మహిళా శక్తిభవనం రూ.20 లక్షలు 2 వర్క్‌షెడ్ భవనాలు:రూ.20 లక్షలు (ఒక్కో దానికి రూ.10 లక్షలు) మొత్తం మంజూరైన నిధులు: (9 కోట్ల 12 లక్షల రూపాయలు) మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతన్నలకు అండగా, మహిళా సాధికారతకు గ్రామాల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ఈ నిధులను మంజూరు చేసినట్లుఎమ్మెల్యే పేర్కొన్నారు.

## 20,21,22న మహబూబ్నగర్‌లో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.ఆంజనేయులు**

**మాగనూరు (జనంసాక్షి):** ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 4 వ మహాసభలు జూన్ 20, 21 ,22న మహబూబ్నగర్ పట్టణంలో జరుగుతున్నాయి ఈ మహాసభలను జయప్రదం చేయండి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాగనూరు మండల కేంద్రంలోఉపాధి హామీ కేంద్రాన్ని సందర్శించి వ్యవసాయ కూలీలను ఉద్దేశించి పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరు గార్చే పద్ధతిలో ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రల భాగంగా పేరు మారుస్తూ విబిజీ రామ్‌జి చట్టం తేవడం మహాత్ముని అవమానించడమే అన్నారు. వి బి జి రామ్ జి రద్దు కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఉపాధి కూలీలకు గత సంవత్సరం పని చేసిన పెండింగ్ డబ్బులు వెంటనే ఇవ్వాలని, పని ప్రదేశంలో రెండు పూటల ఫోటో క్యాప్చర్ తీసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో మంచినీటి వసతి, ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, తట్ట, బుట్ట, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, పారలు, టెంట్లు సరఫరా చేయాలని కోరారు. అలాగే కొలతల పద్ధతిని రద్దుచేసి రోజు కూలి రూ 600



ఇవ్వాలని ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్ 20న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ బహిరంగ సభకు ముఖ్య అతిథి త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ హాజరవుతున్నారు. కేంద్ర నాయకులు రాష్ట్ర నాయకులు ఈ మహాసభలలో పాల్గొంటున్నారు. ఈ మండలంలోని వ్యవసాయ కూలీలు, రైతులు, ప్రజలు, మహిళలు యువకులు, విద్యార్థులు మేధావులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్, ఉపాధి హామీ కూలీలు బులిమెని వెంకటయ్య, దండు కథలప్ప, బులిమిని చంద్రయ్య, సువర్ణ, తిరుపతమ్మ, ఈడి లక్ష్మి, దండు రాధమ్మ, అనంతమ్మ, వాకిటి భాగ్యమ్మ, కొల్పూరు శోభ, కురువ మల్లమ్మ, కురువ అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును కాపాడుకోవాలి.. డాక్టర్ డికె. స్నిగ్ధ రెడ్డి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 17 (జనంసాక్షి):** గట్టు మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ ఆఫీస్ కార్యాలయంలో మధుసూదన్ అయ్యా అధ్యక్షతన ఓటర్ల జాబిత సమగ్ర సవరణ ప్రక్రియ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.. (SIR) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా చనిపోయిన వారు, ఇల్లు మారిన వారు ,డబల్ ఎంట్రీ ల పేర్లను తొలగించి 18 ఏళ్లు నిండిన అర్హులైన పతి భారతీయుడిని ఓటరు



జాబితాలో చేర్పించాలన్నారు. ఈనెల ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని అన్నారు.. ప్రతి అర్హుడైన ఓటర్ పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఎలు అప్రమంతంగా పనిచేయాలని సూచించారు.. నిజమైన ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేరా నల్లా రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు బబుల్ రెడ్డి, సురేష్, వీర శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బయో మైనింగ్ కొరకు అమర్చే యంత్రాలను పరిశీలించిన కమిషనర్

**నర్సాపూర్ జూన్ 17 (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలో ఘన పదార్థ వ్యర్థాల నిర్వహణలో భాగంగా గత 6 సంవత్సరాల నుండి పేరుకు పోయిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో బయోమైనింగ్ చేయడం కొరకు



కావలసిన యంత్రాలను సంబంధిత ఏజెన్సీ వారు తీసుకురావడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పద్ధతిలో ఇన్ని సంవత్సరాల నుండి డంపింగ్ యార్డ్ లో వేసిన చెత్తను పూర్తిగా బయోసాయిల్ మరియు ఇతర వ్యర్థాలను వేరుచేసి ఆ వ్యర్థాలను సిమెంట్ ఫ్యాక్టరీలకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పద్ధతి ద్వారా నర్సాపూర్ డంపింగ్ యార్డ్ పూర్తిగా శుభ్రం చేయబడుతుందని బయోమైనింగ్ కొరకు ఆ మార్చే యంత్రాలను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ శ్రీకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్ మురళి వార్డు అధికారి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## కలకొండ రమేష్ చంద్రను సన్మానించిన మాజీ మంత్రి

**వనపర్తి రూరల్, జూన్ 17, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన కలకొండ రమేష్ చంద్రను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.



ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ సేవలో వారి పాత్ర మరింత విస్తరించాలని అభిలషించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నరసింహ, చిట్యాల రాము, ఎల్ అశోక్, సాయి ప్రసాద్ శెట్టి, మంజుల, గట్టు శశి, వై వెంకటేష్, బెల్లం రాజు, బద్రి, తోట శీను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**మాగనూర్ (జనంసాక్షి):** వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం రావడంతో మాగనూరు మండల పరిధిలోని అడవి సత్యవార్ గ్రామంలో ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సందడితో కలకలాడింది. 2026- 27 విద్య సంవత్సరానికి శ్రీకారం చుట్టుతు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఆనందమ్మ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రభుత్వం అందిస్తున్న విద్య వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారానే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని మండల అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాం రెడ్డి, డబ్బా రాములు, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండ ముఖ్యమంత్రి సహాయనిధి

**కొత్తపల్లి, జూన్ 17(జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి పేద కుటుంబానికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద బుధవారం రోజు దుప్పటిగట్టు గ్రామానికి చెందిన వేపూరు నారంధమ్మ గత 6నెలల క్రితం పాముకాటుతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించింది. ఆమె హస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఈరోజుముఖ్యమంత్రి సహాయ నిధి కింద లక్ష రూపాయల చెక్కును తన కుమారుడు గోవర్ధన్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేష్ యాదవ్, లాలూ తదితరులు పాల్గొనారు.



## పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు

**కొత్తపల్లి, జూన్ 17(జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి పేదోడి సొంత ఇంటి కల నిజం చేయడం కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు. నందిగామ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిగామ సర్పంచ్ హన్మంతు, కొత్తపల్లి మండల ఎంపీడీఓ, గోకుల్నగర్ సర్పంచ్ మీరన్, దుప్పటిగట్టు సర్పంచ్ వెంకటయ్య, కిషన్‌నగర్ సర్పంచ్ ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేష్ యాదవ్, నందిగామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కేశవులు యాదవ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేటలో ఎద్దుల సంత పున ప్రారంభిస్తాం

**- మార్కెట్ చైర్మెన్ శివారెడ్డి**



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 17(జనంసాక్షి):** నారాయణపేట మార్కెట్ యార్డులో ఆగిపోయిన ఎద్దుల సంతను పున ప్రారంభిస్తాం అని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి తెలిపారు.నారాయణ పేట జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సదా శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ వివిధ సమస్యలు గురించి, వ్యవహారాలు, అలాగే గతంలో ఇక్కడ పశువుల సంత చాలా పెద్దగా జరిగేదనీ అట్టి సంత ను జిల్లా రైతుల కోసం మళ్ళీ పురానిర్మాణం చేయడానికి కమిటీ తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఈ సంత ను వచ్చే నెల 2 నుంచి ప్రారంభిస్తామని తెలిపా రు.చుట్టు పక్కల ఉన్న గ్రామస్తులు, రైతులు అధిక సంఖ్య లో పాల్గొని ఇట్టి కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనింగేరి హనుమంతు, సెక్రటరీ భారతి , సీనియర్ సూపర్వైజర్ లక్ష్మన్న ,మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప, కమిటీ మెంబర్లు, వెంకటప్ప దామర్ గిద్ద, ధన్వాడ లక్ష్మయ్య గౌడ్, మరికల్ వినీతమ్మ, బోయినపల్లి వెంకటయ్య, రాగ్య నాయక్,తహెర్ హుస్సేన్ , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**కొత్తపల్లి, జూన్ 17 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయ బృందం, సర్పంచ్ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు రాక

# ఇబ్బంది పడుతున్న 108 అంబులెన్స్ ఉద్యోగులు

**రేవల్లి, జూన్ 17 (జనంసాక్షి):** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి మొదట గుర్తొచ్చే108 వాహనం అలాంటి వాహనంలో పనిచేస్తున్న ఉద్యోగులకే ఆపద కాలం వచ్చింది. కాల్ చేసిన 15 నిమిషాల లోపల సంఘటన స్థలానికి చేరుకొని ఎంతోమందికి వైద్య సహాయాన్ని అందిస్తూ ఆపద్బాంధవులుగా 108 సిబ్బందికి పేరు ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 అంబులెన్స్ లు మొత్తం 71 ఉన్నాయి. అందులో దాదాపుగా 300 మంది వరకు సిబ్బంది పని ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 108 ఉద్యోగులకు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, డ్రైవర్లకు రెండు నెలల నుండి జీతాలు లేక ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈనెల 15వ తేదీ నుండి పాఠశాలలో పునః ప్రారంభం కావడంతో తమ పిల్లలకు స్కూల్ ఫీజులు, పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ కూడా డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉన్నామని పలు ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారు.

**ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడమే కారణం :**

గత కొంతకాలంగా ప్రభుత్వం నుండి నిధులు సకాలంలో విడుదల కాకపోవడం వలన సిబ్బంది కి జీతభత్యాలు ఇవ్వడం కష్టంగా ఉంది. ప్రభుత్వం నుండి సకాలంలో నిధులు రాకపోయినా సర్వీస్ లకు ఎటువంటి ఆటంకం లేకుండా వైద్య సేవలను అందిస్తున్నారు. ఇటు ప్రభుత్వం సకాలంలో 108 కు బడ్జెట్ విడుదల చేయకపోవడంతో పలు వాహనాల్లో పనిచేసే సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఒకవేళ ఇలాగే కంటిన్యూ అవుతే సిబ్బంది మొదట నిరసనతో తమ ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఇకనైనా ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని పలు ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి కోరుతున్నారు. ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు వచ్చే విధంగా చూడగలరని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# మహిళలను ప్రజా ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రోత్సహిస్తుంది

**- మహిళా సమాఖ్య సంఘాల బస్సును ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**
**- పాల్గొన్న అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్**
**- డిఆర్‌డిఓ అధికారి ఉమాదేవి**



**చిన్నంబావి, జూన్ 17 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారత, వారి ఆర్థిక బలోపేతమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను కేవలం ప్రయాణికులుగా కాకుండా, బస్సుల యజమానులుగా మార్చే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. చిన్నంబావి మండలంలోని మహిళా సంఘాల ద్వారా బ్యాంకు రుణాల సహాయంతో ఈ బస్సులను కొనుగోలు చేయించింది. ఈ బస్సులు రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి బస్సును ప్రారంభించారు. బస్సును ప్రారంభించిన అనంతరం జూపల్లి కృష్ణారావు స్వయంగా బస్సును కొంత దూరం నడిపి అందరిని ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, స్కూల్ యూనిఫాం తయారీ కేంద్రాల అనంతరం ఇప్పుడు ఆర్టీసీ బస్సుల నిర్వహణను కూడా మహిళల చేతుల్లో పెడుతున్నామని అన్నారు. తెలంగాణ రవాణా సంస్థ ఈ బస్సులను మధ్యప్రతిపాదికన నడుపుతుందని బస్సులకు అవసరమైన డ్రైవర్లు కండక్టర్లను ఆర్టీసీ యాజమాన్యమే సమకూరుస్తుందని అన్నారు. అలాగే దాదాపు 25 లక్షలతో మండ లంలోని మహిళా సమైక్య భవనాన్ని నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భీమ్యా నాయక్, డి ఆర్ డిఓ ఉమాదేవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాద వ్, వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, రామచంద్ర రెడ్డి, బీచుపల్లి యాదవ్, వడ్డేమాన్ బిచ్చన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారి శ్రీనివాసులు, విభీషణ్ సర్పంచులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్లకు అండగా బీఎంఎస్



**కల్వకుర్తి, జూన్ 17 (జనంసాక్షి):** భారతీయ జీవిత బీమా రంగంలో పనిచేస్తున్న ఇన్సూరెన్స్ ఏజెంట్లకు భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్)అండగా ఉంటుందని బీఎంఎస్ జోనల్ జాయింట్ సెక్రటరీ బాలస్వామి తెలిపారు. మంగళవారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవనంలో బీఎంఎస్ ఆధ్వర్యంలో అడ్హాక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, గత 70 సంవత్సరాలుగా బీఎంఎస్ దేశంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ వారి ప్రయోజనాలను కాపాడుతున్న ప్రముఖ ట్రేడ్ యూనియన్‌గా కొనసాగుతోందన్నారు. 1955 జూలైలో మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్‌లో బీఎంఎస్ స్థాపించబడిందని తెలి పారు. అంచెలంచెలుగా ఎదుగుతూ భార తీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ సంఘ్ (బీఎల్ఐఏఎస్) బలోపేతం అవుతోందని, దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం కోసం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఏజెంట్ల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి బీఎంఎస్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటయ్య, ఆల్ ఇండియా ఈసీ సభ్యులు రంగ రాములు, సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి,జోనల్ ఈసీ సభ్యులు కృష్ణవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే అడ్హాక్ కమిటీ చైర్మన్ నిరంజన్, జనరల్ సెక్రటరీ తాళ్ల సురేష్, కోశాధికారి కర్ణ జంగయ్య, వైస్ చైర్మన్లు కల్వ ఆంజనేయులు, నిరంజన్ గౌడ్, ఈ. తిరుపతయ్య యాదవ్, సీనియర్ ఏజెంట్లు దస్తగిరి, శేఖర్ రెడ్డి, వెంకటయ్య, జంగయ్య, కొరివి సురేష్, దుగ్గి అశోక్, తిమ్మయ్య, అచ్చంపేటకు చెందిన శ్రీనివాసులు, శేఖర్, కర్ణస్వామి, బాలరాజు, రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ..

**- ప్రతి విద్యార్థి ప్రభుత్వం పాఠశాలలోనే చదువుకోవాలి..**
**- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : హెడ్‌మాస్టర్ మహేశ్వర్**




**మహమ్మదాబాద్, జూన్ 17 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని,గాధిర్యాల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ మహేశ్వర్ అన్నారు.బుధవారం పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,ఉచిత నోట్‌బుక్స్, అందజేశారు. ఈసందర్భంగా, పాఠ శాల హెడ్మాస్టర్ మహేశ్వర్,మాట్లాడుతూ..విద్య అనేది ప్రతి విద్యార్థి జీవితాన్ని మలిచే శక్తివంతమైన ఆయుధమని అన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా వినడంతో పాటు క్రమశిక్షణ,సమయపాలన,నిరంతర సాధన అలవర్చుకుంటే ఉన్నత లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని పేర్కొన్నారు.విద్యార్థులు చదువు తో పాటు మంచి నడవడి, సామాజిక బాధ్యతలను కూడా పెంపొం దించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభి వృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలను కల్పిస్తోందని ఆయన తెలిపారు. ఈ అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని, ప్రభుత్వ పథకాల ద్వారా కల్పిస్తున్న ప్రయో జనాలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యమ్మ, పాఠ శాల హెడ్మాస్టర్ మహేశ్వర్,ఉపాధ్యాయులు వెంకటేష్, రాములు, ఆనంద్, రాజేశ్వర్ రెడ్డి, పార్వతి, రేణుక, ప్రైమరీ స్కూల్ టీచర్, బి మౌనిక, ఇన్ స్ట్రక్చర్, మణిత, విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి పాల్గొన్నారు.

## మా గ్రామ సమస్యలు పరిష్కరించండి : గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత బాల్ రెడ్డి

**- మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ కవిత, సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి**



**వీపనగండ్ల, జూన్ 18 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు వీపనగండ్ల మండల పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను ప్రారంభించారు. మండల పర్యటనకు వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత, సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డి.బాల్ రెడ్డి వివిధ సమస్యలను వివరిస్తూ పరిష్కరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కవిత, సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి బాల్‌రెడ్డి మాట్లాడుతూ గోపాల్ దీన్నే అడ్డరోడ్డు నుండి గ్రామం వరకు సుమారుగా 2.5 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు, గ్రామం నుండి రంగవరం పుల్గర్ చర్ల, కల్వరాల గ్రామాలను కలుపుతూ బిటి రోడ్డు మంజూరు చేయాలని అన్నారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని కొల్లాపూర్ డిపో నుండి రెండు బస్సు సర్వీస్ లో నడపాలని కోరారు. అసంపూర్తిగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణానికి, బీసీ కమ్యూనిటీ హాల్, గ్రామ మహిళ సమాఖ్య నూతన భవనాలకు స్థలం మంజూరు చేసి నిధులు కేటాయించాలని కోరారు. గ్రామంలో ముఖ్యంగా 357 భూ సర్వే సంఖ్యలో ఉన్న భూ సమస్యను వెంటనే పరిష్కరించి లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. అండర్ డ్రైనేజీ కాలువల కోసం, గ్రామంలో పలు కాలనీలో సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో ఖాళీగా ఉన్న భవనాన్ని గ్రంథాలయ ఏర్పాటు కోసం వినియోగించుకునే విధంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. సమస్యలను సానుకూలంగా విన్న మంత్రి జూపల్లి కృష్ణారావు త్వరలోనే ఈ సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## నిరుపేద అనాధ విద్యార్థులను ఆదుకున్న ప్రగతిశీల యువజన సంఘం నాయకులు

**మాగనూర్ (జనంసాక్షి):** నిరుపేద అనాధ విద్యార్థులను ఆదుకున్న ప్రగతిశీల యువజన సంఘం నాయకులు. నారాయణపేట జిల్లా మాగనూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్లో చదువుతున్న అనాధ పిల్లలకు డ్రెస్సులు, బ్యాగులు, బుక్కులు, పెన్నులు పంపిణీ చేసిన ప్రగతిశీల యువజన సంఘం కోశాధికారి మల్లేష్, పార్టీ నాయకులు వెంకటేష్, ఆనంద్, గణేష్, అంజి, వెంకటప్ప, గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో చదువుతున్న అనాధ పిల్లల వివరాలు తెలుసుకొని వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం పేదల పక్షాన పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విద్యకు దూరం కాకుండా ఆదుకుంటుందని అన్నారు. గ్రామంలోని అనాధ పిల్లలందరికీ సంఘం తరపున స్కూల్‌బ్యాగ్స్ బుక్స్ డ్రెస్సులు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలియజేశారు. చేతుల్లో కూడా తప్పకుండా మీ అందరికీ మా సంఘం ఆదుకుంటుందని మీ ముందు ఉంటామని వారు తెలియజేశారు. కార్యక్రమం చేసిన సంఘానికి గ్రామంలోని పెద్దలు ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.




## 20న చలో మహబూబ్‌నగర్

**అమరచింత, (జనంసాక్షి):** మండల పరిధిలోని కొంకానివాని పల్లి. పామిరెడ్డి పల్లె ఉపాధి పనుల వద్ద బుధవారం కూలీలకు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం. జిల్లా అధ్యక్షులు యస్. అజయ్. అమరచింత మండలఅధ్యక్షులు కె.శంకర్ లు మాట్లాడుతూ. తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 20,21, 22. తేదీలలో మహబూబ్‌నగర్ పట్టణంలో జరుగుతాయని 20న జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథి గా త్రిపుర మాజీ ముఖ్య మంత్రి మాణిక్ సర్కార్. కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని విరభద్రం.. కెవిపిఎస్ రాష్ట్రఅధ్యక్షులు.జాన్ వెస్లీ. అఖిల భారత వ్యవసాయకార్మిక సంఘంకే. ప్రధాన కార్యదర్శి బి. వెంకట్.శివ దాసన్. ఎంపీ.లు హాజరు అవుతున్నారని తెలిపారు. మొదటి రోజు 20న మహబూబ్ నగర్ టౌన్ హాల్ నుంచి భారీ ప్రదర్శన. జూనియర్ కాలేజీ గ్రౌండ్ లొ బహిరంగ సభఉంటుందని తెలిపారు. 21.22.తేదీలలో 33జిల్లాల నుంచి 1000మంది ప్రతినిధులు హాజరు అవుతు న్నారు.దేశం లొ బిజెపి ప్రభుత్వం ఉపాధిని ఎత్తేశే క్రమంలో. కొత్తగా చట్టం తెచ్చి కేంద్రం యిచ్చే 90%నిధులను 60%కి తగ్గించారని దింతో రాష్ట్ర ప్రభుత్వాలు 40%భరించలేనే కోర్రి పెట్టడంతో రానున్న రోజుల్లో ఉపాధి హామీ చట్టంలో కూలీలకు పనిదినాలు కల్పించడంలో కేంద్రం విఫలం అవుతుందని విమర్శించారు. కనీస వేతనాలు అమలు చేయాలనీ. రేషన్ షాప్‌ల ద్వారా 14రకాల నిత్యవసర సరుకులు ఇవ్వాలని డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్. మొగిలి కూలీలు పాల్గొన్నారు.

## ఊరికి టికెట్ కొడతారు.. ఊరు బయట దింపేస్తారు!

**"అడ్డాకల్ ఊర్లోకి మేము రాము" - కండక్టర్ వ్యాఖ్యపై ప్రయాణికుల ఆగ్రహం**






**అడ్డాకుల జూన్ 17 (జనంసాక్షి):** అడ్డాకల్ గ్రామానికి టికెట్లు జారీ చేసి గ్రామంలోకి వెళ్లకుండా ఊరు బయటే ప్రయాణికులను దింపేసిన ఆర్టీసీ బస్సు ఘటనపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండే ఎండలో చంటి పాపతో సహా మహిళలు, వృద్ధులు, చిన్నారులు సుమారు కిలోమీటర్ మేర నడుచుకుంటూ గ్రామానికి చేరుకోవాల్సి వచ్చిందని వాపోయారు.

బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి కొత్తకోటకు వెళ్తున్న TG07 Z 0041 నంబర్ గల పల్లెవెలుగు బస్సులో ప్రయాణిస్తున్న వారు అడ్డాకల్‌కు టికెట్లు తీసుకున్నారు. అయితే బస్సు గ్రామంలోకి వెళ్లకుండా అడ్డాకల్‌కు బయటే వారిని దింపి వెళ్లిపోయిందని ఆరోపించారు.

ఈ సందర్భంగా షాద్‌నగర్ డిపోకు చెందిన బస్సు కండక్టర్ **"అడ్డాకల్ ఊర్లోకి మేము రాము"** అంటూ సమాధానం చెప్పినట్లు ప్రయాణికులు తెలిపారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అయిన తర్వాత కూడా గ్రామీణ ప్రాంత ప్రయాణికుల సమస్యలు కొనసాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డాకల్ మండల కేంద్రంలోకి రావాల్సిన కొన్ని బస్సులు ఫ్లైఓవర్‌పైనుంచే వెళ్లిపోతుండటంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. టికెట్‌లో గమ్యస్థానంగా అడ్డాకల్ అని పేర్కొని, గ్రామంలోకి రాకుండా బయటే దింపడం ప్రయాణికుల హక్కులను కాలరాయడ మేనని స్థానికులు విమర్శించారు.

సంబంధిత ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి అడ్డాకల్ మండల కేంద్రంలో అన్ని బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


## డిసిసి కార్యవర్గ సభ్యులుగా సోమ సంతోష్ శెట్టి



**కృష్ణ, జూన్ 17 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వాహక సభ్యులుగా కృష్ణ మండలం గుడెబల్లూర్ సోమ సంతోష్ శెట్టిను, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి నియమించారు. తనను నియమించడానికి సహకరించిన మంత్రి వాకిటి శ్రీహరి, డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని పటిష్టం చేస్తానని సంతోష్ శెట్టి అన్నారు.ఈ సందర్భంగా సంతోష్ శెట్టి, పార్టీనాయకులు, మండల యువజన అధ్యక్షులు షేక్ సర్వరాజు, సబ్దర్ అలి, గ్రామ ప్రజలు, అభిమానులు, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా సమైక్య భవనాలకు అనుమతి

**- 20 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మాణం**
**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో పనుల మంజూరు**


GOVERNMENT OF TELANGANA
DEPARTMENT OF RURAL DEVELOPMENT
OFFICE OF THE DISTRICT RURAL DEVELOPMENT AGENCY :: WANAPARTHY
PROCEEDINGS

**రేవల్లి, జూన్ 17 (జనంసాక్షి):** రేవల్లి మండల కేంద్రంలో మహిళా సమైక్య, గ్రామ సంఘ భవనాల నిర్మాణానికి ఉన్నతాధికారులు పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో ఈ భవనాలు మంజూరయ్యాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో పలు జీపీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఒక్కో భవనాన్ని రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. అత్యుత్తమ వసతులు, నాణ్యతా ప్రమాణాలతో ఈ భవనాల నిర్మాణాన్ని చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భవనాలు మంజూరు కావడం పట్ల స్థానిక మహిళలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

## మండల ఉప సర్పంచుల అధ్యక్షులుగా బొల్లంపల్లి రమేష్ అలియాస్ రాము



**అచ్చంపేట రూరల్, జూన్ 17 (జనంసాక్షి):** అచ్చంపేట మండల ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా బొల్లంపల్లి రమేష్ అలియాస్ రాము ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వారణాసి శ్రీను తెలిపారు. తాలూకా అధ్యక్షులు మాదంశెట్టి తిరుపతయ్య గౌరవ అధ్యక్షులు వరికుప్పల నిరంజన్ ఆధ్వర్యంలో తెలిపారు. మండల ఉపాధ్యక్షులు సురకారం కాశిన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మూడవత్ రవీందర్, కార్యదర్శి పాట్లావత్ భాస్కర్, బుద్దుల బాలయ్య ఎన్నికైనట్లు అయన తెలిపారు..

## బూత్ లెవల్ ఆఫీసర్‌లకు ప్రత్యేక శిక్షణ



**మద్దూరు, జూన్ 17 (జనంసాక్షి):** మద్దూరు మండలం లోని అన్ని గ్రామాల బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్ఓ)లకు బుధవారం రోజు ప్రత్యేక శిక్షణచే తెలంగాణ ప్రభుత్వం జూన్ 25 నుంచి చేపట్టబోయే ఓటర్ల స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) గుర్చి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల తహసిల్దార్ మహేష్ గౌడ్, ఆర్ ఐ అమరేందర్ శెట్టి మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# భూసేకరణకు రైతులు తమ అభిప్రాయాలను తెలపండి

**- ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కే.శివకుమార్ నాయుడు**



**వనపర్తి బ్యూరో, జూన్ 17 (జనంసాక్షి):** గణప సముద్రం రిజర్వాయర్ భూసేకరణకు సంబంధించి రైతులు తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలిపి సహకరించాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కే.శివకుమార్ నాయుడు సూచించారు. బుధవారం ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కే శివకుమార్ నాయుడు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి గణప సముద్రం రిజర్వాయర్ ను సందర్శించి, భూసేకరణ భూములను పరిశీలించారు. రిజర్వాయర్ కు సంబంధించి నీటిపారుదల శాఖ అధికారులు రూపొందించిన మ్యాప్ ను పరిశీలించారు. 164 ఎకరాల భూసేకరణకు సంబంధించి అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడారు. కమిషనర్ మాట్లాడుతూ... గణప సముద్రం రిజర్వాయర్ భూసేకరణకు సంబంధించి రైతులు తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలిపి సహకరించాలని సూచించారు. పరిహారం విషయంలో ప్రభుత్వం తరఫున రైతులకు తప్పని సరిగా న్యాయం చేసే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. భూ సేకరణ చేయాల్సిన 164 ఎకరాలకు సంబంధించిన రైతులు గురువారం కలెక్టరేట్లో నిర్వహించనున్న జిల్లా స్థాయి చర్చల కమిటీకి హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించి పరిహారం విషయంలో న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నీటి పారుదల శాఖ అధికారులు, ఇతర రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# ప్రైవేటు పాఠశాలల దోపిడీ.. తనిఖీలు చేసి కేసులు పెట్టాలి : రమేష్



**వనపర్తి రూరల్, జూన్ 17, (జనంసాక్షి):** జిల్లాలో ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాల పేరుతో విద్యార్థులను దోచుకుంటున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తనిఖీలు చేసి పాఠశాలల దోపిడిని అరికట్టాలని డీఈఓ ఆఫీస్ సూపరిడెంట్ కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... జిల్లాలో విచ్చల విడిగా ప్రైవేటు పాఠశాలలు దోచుకుంటున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని ఆరోపించారు. ఎల్కేజీ కి రూ. 20వేల నుంచి రూ. 40 వేలు, ఆరవ తరగతి నుంచి 10 వరకు రూ. 60 వేల నుంచి రూ. లక్ష వసూలు చేస్తున్నారన్నారు. వేర్వేరు కంపెనీల పేరు చెప్పి పాఠ్యపుస్తకాలను పాఠశాలల్లో అధిక ధరలకు విద్యార్థులకు అంటగడుతున్నారని, పాఠశాల యూనిఫారాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. పలు పాఠశాలలకు అనుమతులు లేవని, ప్రభుత్వం నిర్దేశించిన సౌకర్యాలు క్రీడామైదానాలు గదులు లేకున్నా ఫీజులు మాత్రం తగ్గించటం లేదన్నారు. పాఠశాలలను డీఈవో తనిఖీ చేసి దోపిడీ చేస్తున్న పాఠశాలలపై కేసులు పెట్టాలన్నారు. ఇష్టారాజ్యంగా ఫీజులను వసూలు చేయకుండా ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఫీజుల పట్టికను పెట్టాలని జిల్లా కలెక్టర్ ఫీజులను నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దోపిడీ ఇలాగే కొనసాగితే విద్యార్థులను సమీకరించి పాఠశాలల వద్ద ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, ఉదయ్, అరవింద్ పాల్గొన్నారు.

# మాట నిలుపుకోనీ ఎమ్మెల్యే

**- నియోజవర్గ మార్పు కోరుతూ తల్పనూర్ అఖిల పక్షం**
**- రిలే నిరాహార దీక్షలు**




**వనపర్తి రూరల్, జూన్ 17, (జనంసాక్షి):** రాజకీయ లబ్ధి కోసం అలవికాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన తల్పనూర్ గ్రామాన్ని నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో విలీనం చేసి మాట నిలుపుకోవాలని బుధవారం అఖిల పక్షం ఆధ్వర్యములో రిలే నిరాహారదీక్షలకు పూనుకున్నారు. నియోజక విభజనలో మాత్రామే సాధ్యమయ్యే గ్రామాల విలీనాన్ని కేవలం తమ రాజకీయ పబ్బం గడుపుకొని ఓట్లు దండుకోవడానికి గద్దెనెక్కడానికి మేఘారెడ్డి ప్రజలను వంచన చేశారని గ్రామస్థులు ఆరోపించారు. ఎమ్మెల్యే గెలిచిన ఒక్కటంటేఒక్కటే నెలలో తల్పనూర్ గ్రామాన్ని నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో విలీనం చేస్తానని చెప్పిన మేఘారెడ్డి మూడేండ్లు అయినా మాట నిలుపుకోనందున అఖిల పక్షం ఆధ్వర్యములో రిలే నిరాహారదీక్షలకు పూనుకున్నామనీ గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం మా గ్రామాన్ని నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో విలీనం చేయకపోతే దశల వారీగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రిలే నిరాహారదీక్షలలో పాల్గొన్న వారు టి.రామచంద్రయ్య, చిన్న కురుమతి రెడ్డి, జి.ఉత్తమ కుమార్ రెడ్డి, టి సురేష్, అల్తాఫ్, నరసింహ, లక్ష్మయ్య, ప్రభాకర్ రెడ్డి, అఖిల పక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడుల్లో ఇద్దరు అరెస్టు ఏడుగురు బైండోవర్ సిఐ వెంకట్ రెడ్డి







**కల్వకుర్తిరూరల్, జూన్17, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాకల్వకుర్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో చేసిన దాడుల్లో తర్నికల్, తర్నికల్ తాండ, రాచూరు తండా, చారకొండలో ఎక్సైజ్ దాడులు నిర్వహించినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. జరిపిన దాడులలో తర్నికల్ గ్రామంలో అక్రమంగా నాటసార విక్రయిస్తున్న ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి తెలిపారు. నాటు సారవిక్రయం అరికట్టడం కోసం ముందస్తు చర్యలో భాగంగా ఏడుగురు మహిళలను కల్వకుర్తి తాసిల్దార్ ఇబ్రహీం ముందు హాజరు పరిచి బైండోవరుచేయడం జరిగిందని తెలిపారు. తండాలో జరిపిన దాడుల్లో 120 కేజీల నల్ల బెల్లం,20 కేజీల పట్టిక స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు, చారకొండలో జరిపిన దాడుల్లో 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి,12 లీటర్ల నాటు సారాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ జె వెంకట్ రెడ్డి,డిటిఎఫ్ టీం ఎస్సై అరుణ, కల్వకుర్తి ఎస్సైలు శ్రావణి, ట్రైని ఎస్సై చంద్రకిరణ్, ఎక్సైజ్ సిబ్బంది జనార్ధన్ రెడ్డి మునీందర్ తేజశ్రీ పాల్గొన్నారు.

# ఐఐటీలో సీటు సాధించడం అభినందనీయం

**- ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**వెల్దండ జూన్ 17 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన హిషిత ఐఐటి గౌహతిలో సీటు సాధించడం అభినందనీయమని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధ వారం ఐఐటీ గౌహతిలో సీటు సాధించిన హిషితను ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పుట్ట రామ్ రెడ్డి అనిల్ కుమార్ జోగయ్య నిరంజన్ శేఖర్ అంజి మాస్టర్ వెంకటయ్య ప్రవీణ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుంది

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**



**వెల్దండ, జూన్ 17 (జనంసాక్షి):** ప్రమాదకర పరిస్థితులలో మనల్ని మనం రక్షించుకోవడానికి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శరీర దారుఢ్యత పెంచేందుకు మార్షల్ ఆర్ట్స్ కరాటే ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ బిఆర్ఎస్ నేత గోలి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొట్ర గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కరాటే నేర్చుకున్న చిన్నారులకు బెల్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ కుమార్ చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి,అనిల్ కుమార్, నిరంజన్, జోగయ్య నాగుల్ నాయక్ వెంకటయ్య,అంజి మాస్టారు ప్రవీణ్ గోపాల్, గణేష్,తదితరులు ఉన్నారు.

# బిజెపి నాయకుడు కుటుంబాన్ని పరామర్శ



**మల్దకల్, జూన్ 17(జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఇటీవల బిజెపి సీనియర్ నాయకుడు నంబర్ మునెప్ప అనారోగ్య కారణంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను బుధవారం బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దామ నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు పాలవాయి రాముడు,దామ వెంకటేశు, నరసింహులు,రవి,విజయ్ గౌడు,లక్ష్మినారాయణ, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# 100% ఉత్తీర్ణత కరపత్రం విడుదల



**గుండుమాల్, జూన్ 17 (జనంసాక్షి):** గుండుమాల్ మండలంలోని కొమ్మూర్ గ్రామంలో హైస్కూల్‌లో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల కరపత్రాలను విడుదల చేసిన సర్పంచ్ వనజ గంగాధర్ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత విడుదల చేశారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నా విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉదయం టిపిన్, మధ్యాహ్నం సన్న బియ్యంతో భోజనం, సాయంత్రం స్నాక్స్, పాలు, రాగి జావా, రెండు జతల బట్టలు, షూ లు అందిస్తున్నారని, తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఇంగ్లీష్, తెలుగు మీడియంలో ఉపాధ్యాయులు బోధిస్తున్నాము అని అన్నారు. నారాయణపేట్ కలెక్టర్ చేతుల మీదుగా 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాల అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కొమ్మూరు గ్రామములోని విద్యార్థుల యెక్క తల్లిదండ్రులు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాల కు పంపియాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, వార్డు మెంబెర్స్ రమేష్ గౌడ్, నరేష్ ఖాజాన్న తదితరులు పాల్గొన్నారు

# డయేరియా నిర్మూలన, పల్స్ పోలియో, ఎన్‌డీడీ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**- కలెక్టర్ ప్రియాంక**




**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 17 (జనంసాక్షి):** జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టే డయేరియా నిర్మూలన, పల్స్ పోలియో, ఎన్‌డీడీ కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ వైద్య బృందం ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మూడు కార్యక్రమాలు స్టాఫ్ డయేరియా, పల్స్ పోలియో, ఎన్ డీ డీ గురించి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయిరాం క్లుప్తంగా వివరించారు.అందులో మొదటిది స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎవరైతే పిల్లలు వాంతులు విరేచనాలతో అస్వస్థత కు గురవుతారో ఆ పిల్లలకు జింకు, ఓఆర్ఎస్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

రెండవ పల్స్ పోలియో, కార్యక్రమం జూన్ 28 నుండి జూన్ 30 వరకు జరుగుతుందనీ, ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ రెండు చుక్కల పల్స్ పోలియో డోసులు వేయడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో మొత్తం 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు 53667 ఉన్నారనీ , వారందరికీ 72000 వ్యాక్సిన్ దోసులు మన జిల్లాకు రావడం జరిగిందనీ తెలిపారు.ఈ పల్స్ పోలియో కార్యక్రమం జూన్ 28 రోజున బూతు లెవల్ లో పిల్లలకు దోసులు వేయడం జరుగుతుందనీ, 29, 30 తేదీలలో ఎవరైతే మిస్సయిన పిల్లలు ఉంటారో వారికి ఇంటింటికి తిరిగి వేయడం జరుగుతుందని ప్రోగ్రామ్ అధికారి తెలిపారు. మూడవ కార్యక్రమం ఎన్ డి డి ప్రోగ్రాం నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమంలో 01 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఇవ్వడం జరుగుతుందనీ, ఒక సంవత్సరం పూర్తి చేసుకుని రెండవ సంవత్సరం నుండి మూడు సంవత్సరాల పిల్లలందరికీ సగం టాబ్లెట్ ఇవ్వడం జరుగుతుందనీ, మూడు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వారికి పూర్తి టాబ్లెట్ వేయడం జరుగుతుందని ప్రోగ్రాం అధికారి వివరించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ మూడు కార్యక్రమాలకు లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులు పూర్తిగా సహకరించాలని సూచించారు. అలాగే ప్రతి 0 నుండ ి5 సంవత్సరాల పిల్లలందరికీ పల్స్ పోలియో వ్యాక్సిన్ అందేటట్లు ఎవరు మిస్ కాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పల్స్ పోలియో వేసే బూతులలో ఓఆర్ఎస్ కార్నర్స్ ఉండేటట్లు చూడాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈవో శ్రీనివాస్‌రావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సిద్ధప్ప, డాక్టర్, ప్రోగ్రామ్ అధికారి సత్య ప్రకాష్, డిపిఓ బిక్షపతి , ప్రిన్సిపాల్ జిఎంసి, డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సుదర్శన్ రావు, రెడ్డి ప్రెసిడెంట్ ఆఫ్ ప్రైవేట్ స్కూల్స్ సుదర్శన్ రెడ్డి, అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రూపాయల ఆశ చూపి బాలికపై లైంగిక దాడి

**- నిందితుడికి పోక్సో కోర్టు సంచలన తీర్పు**
**- కామాంధుడికి 20 ఏళ్ల కారాగార శిక్ష**



**రాజోలి, జూన్ 17 (జనంసాక్షి):** ఐదు రూపాయలు ఇస్తానంటూ అమాయక మైనర్ బాలికను నమ్మించి ఇంటికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడిన కామాంధుడికి న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది. చిన్నారి జీవితాన్ని ఛిద్రము చేసిన నిందితుడికి గద్వాల జిల్లా కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. 2023 జనవరి 30న రాజోలి మండలంలోని ఓ గ్రామంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. స్కూల్ సమీపంలో ఉన్న మైనర్ బాలికను గమనించిన కమ్మరి పెద్ద చిన్నయ్య ఐదు రూపాయలు ఇస్తా.. షాపులో ఏదైనా కొనుక్కుందాం అంటూ మాయ మాటలు చెప్పి ఎత్తుకొని తనఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు రాజోలి పోలీసులు వెంటనే కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని అరెస్టుచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో పోలీసులు సమర్పించిన సాక్ష్యాలు, వాంగ్మూ లాలు, ఇతర ఆధారాలు బలంగా నిలవడంతో నిందితుడి నేరం రుజువైంది. దీంతో గద్వాల పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్ నిందితుడిని దోషిగా తేల్చి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఎస్ఐ టి.శ్రీనివాసులు హెడ్ కానిస్టేబుల్, శివశంకర్, ప్రస్తుత గద్వాల డీఎస్పీ మొగిలయ్య, శాంతినగర్ సీఐ శంకర్, రాజోలి ఎస్సై గోకారి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.విజయ్‌కుమార్, గద్వాల భరోసా కేంద్రం బృం దం, కోర్టు డ్యూటీ అధికారులు ఎస్సై జిక్కి బాబు, హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా, డ్యూటీ కానిస్టేబుల్ రామచంద్రుదులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అభినందించారు.

# పాఠశాల బస్సుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- కోహీర్ ఎస్సై నరేష్**




**కోహీర్ జూన్,17 (జనంసాక్షి):** విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్కూల్ బస్సుల నిర్వహణ, డ్రైవర్ల అర్హతలు, వాహనాల ఫిట్నెస్ విషయంలో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంగారెడ్డి జిల్లా కోహీర్ ఎస్సై నరేష్ సూచించారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం స్కూల్ బస్సులకు చెల్లుబాటు అయ్యే ఫిట్నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, పర్మిట్ తో పాటు బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్టింగ్విషర్, ఎమర్జెన్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సదుపాయాలు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. వాహనాలు నడిపే డ్రైవర్లు తగిన అనుభవం. లైసెన్స్ కలిగి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్కు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.తల్లిదండ్రులు కూడా బస్సుల పరిస్థితిని, డ్రైవర్ల ప్రవర్తనను గమనిస్తూ, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్ల క్ష్యాన్ని సహించబోమని, నిబంధనలు ఉల్లఘించే యాజమాన్యాలు, డ్రైవర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేష్ హెచ్చరించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026పై సమీక్ష

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ**




**జడ్చర్ల, జూన్ 17 (జనం సాక్షి):** జడ్చర్ల నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం 75 - జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి హరిప్రియ ఆధ్వర్యంలో జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు. సమావేశంలో అదనపు కలెక్టర్ హరిప్రియ ప్రధానంగా మ్యాపింగ్ ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేస్తూ, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు మరియు అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సమావేశం అనంతరం అదనపు కలెక్టర్ హరిప్రియ, తహసీల్దార్ నర్సింగ్ రావుతో కలిసి జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను స్వయంగా తనిఖీ చేశారు. ఓటర్ల కోసం అక్కడ అందుబాటులో ఉంచిన సౌకర్యాలను పరిశీలించి, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వారికి తక్షణమే సహాయం అందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల తహసీల్దార్ నర్సింగ్ రావు, ఏఆర్వో, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

**- మండల వ్యవసాయ అధికారి నర్మద**




**తెలకపల్లి జూలై 17 (జనంసాక్షి):** రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని మండల వ్యవ సాయ అధికారి నర్మద అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్ సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ పత్తి విత్తన నమూనాలను సేకరించి , విత్తన నాణ్యత ప్రమాణాలను పరీక్షించుటకు ప్రయోగశాలకు పంపించడమైనదని తెలిపారు. అదేవిధంగా మండలంలోని రైతులందరూ కూడా ఈ వానకాలం సీజన్‌కి యూరియా కొనుగోళ్ళకి ముందస్తుగానే యూరియా బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకురానుందని, ఈ వారంలోనే ప్రారంభం కానున్న యూరియా యాప్ ద్వారా మాత్రమే రైతులు వారి యొక్క విస్తీర్ణము మరియు పంటల వివరాలను నమోదు చేస్తూ యూరియా బస్తాలను ఇంటి వద్ద నుండే బుక్ చేసుకుని ఆన్లైన్ నుండి వచ్చే స్లాట్ బుకింగ్ తేదీ ప్రకారం వెళ్లి యూరియా బస్తాలను పొందవచ్చు. మండలంలో మూడు వేలకు పైగా యూరియా బస్తాలు ప్రస్తుతానికి అందుబాటులో ఉన్నాయి. కావలసిన నిలువలు కూడా మండలానికి ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున రైతులు ఎవరు ఆందోళనకి గురి కాకుండా ఎరువులని పొందవచ్చుని తెలిపారు.

# శివ్వంపేటలో బాల కార్మికులను గుర్తించిన పోలీసులు

**శివ్వంపేట, జూన్ 17 (జనంసాక్షి):** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని డంభికాలు పలికే ప్రజాప్రతినిధులు, నాయకులకు స్థానికంగా ఉన్న వివిధ షాపుల్లో వెట్టిచాకిరి చేస్తున్న బాల కార్మికుల కనిపించడం లేదా అని పలువురు విస్మయ్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామంలోనే ఇద్దరు బాల కార్మికులు పనిచేస్తున్నారన్న సమాచారం మేరకు ఆ ఇద్దరు బాల కార్మికులను పోలీసులు రెస్క్యూ చేసి కౌన్సిలింగ్ నిమిత్తం సిడబ్ల్యూసి కి పంపించడం జరిగిందని శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి బుధవారం తెలిపారు. బాల కార్మిక నిర్మూలన అధికారులతో కలిసి శివంపేట గ్రామానికి చెందిన భాస్కర్ కిరాణం షాప్ లో ఒకరు అలాగే విజయ్‌కి సంబంధించిన టీ షాప్‌లో మరొకరిని అధికారులు రెస్క్యూ చేయడం జరిగింది. వారి ఇరువురినీ బాలల సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు తెలిసింది.

# ప్రైవేటు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలె ముద్దు



**పుల్కల్, జూన్ 17 (జనంసాక్షి):** ప్రైవేట్ వద్దు ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ శంకర్ అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని బస్వాపూర్ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 21 వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్టును అందజేస్తామన్నారు. బడిబాట స్ఫూర్తి కార్యక్రమంతో ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులను కూడా వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఎంఈఓ శంకర్ అన్నారు.

## లంబాడి అధికారులపై ఏసీబీ దాడులు సరికాదు



వెల్దండ, జూన్ 17 (జనంసాక్షి): లంబాడి సామాజిక వర్గానికి చెందిన అధికారులపై జరుగుతున్న ఏసీబీ దాడులను ఖండిస్తూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లంబాడీల ఐక్యవేదిక నాగర్ కర్నూల్ అధ్యక్షుడు వినోద్ నాయక్ మాట్లాడుతూ.. లంబాడి సామాజిక వర్గానికి చెందిన అధి కారులను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించడం తీవ్రం గా ఖండనీయమని పేర్కొన్నారు. వివక్షపూరిత వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడి అధికారులను టార్గెట్ చేస్తూ వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. ఏసీబీ దాడులు కేవలం లంబాడి అధికారుల పైనే ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నిస్తూ, ఇతర వర్గాలకు చెందిన అధికారులపై ఇలాంటి చర్యలు ఎందుకు కనిపించడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. లంబాడి అధికారుల పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును తీవ్రం గా ఖండిస్తున్నామని, ఈ విధమైన చర్యలు కొనసాగితే ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. వినోద్ నాయక్ మాట్లాడుతూ లంబాడి అధికారులపై ఏసీబీ దాడులు కొనసాగితే గిరిజన సమాజం సహించబోదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఏసీబీ కార్యాలయం ముట్టడిస్తామని లంబాడీల ఐక్యవేదిక హెచ్చరించారు.

## విద్యార్థులే దేశ భవిష్యత్తు

**- ఎంఈఓ మంజులా దేవి**
**- పెద్ద తండా ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ**



జడ్చర్ల, జూన్ 17 (జనంసాక్షి): విద్యార్థులే దేశానికి నిజమైన సంపద, భవిష్యత్తు అని జడ్చర్ల మండల విద్యాశాఖ అధికారి కె. మంజులాదేవి అన్నారు. బుధవారం జడ్చర్ల మండలంలోని పెద్ద తండా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం కల్పిస్తున్న విద్యా వసతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా అందజేస్తున్న పుస్తకాలను జాగ్రత్తగా చూసుకోవాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పెద్ద తండా సర్పంచ్ రవి, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లక్ష్మి, ఉపాధ్యాయురాలు వీబీ భాగ్యలక్ష్మి, సీఆర్పీ భాస్కర్, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**- పాల్గొన్న ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పందెం సుఖేందర్ రెడ్డి, ఎస్సై డి. శశిధర్**



రేవల్లి, జూన్ 17 (జనంసాక్షి): ఏదుల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి నటువంటి విద్యార్థి విద్యార్థినులకు ఉచిత పుస్తకాల పంపిణీ ఏదుల మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోపాల్ పేట ఎస్సై డి. శశిధర్, ఏదుల మండల ఎంపీడీవో రఘు రాములు, ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పందెం సుఖేందర్ రెడ్డి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శశిధర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ సోషల్ మీడియాకు బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు వెళ్లకుండా మంచిగా చదువుకోవాలని సూచించారు.

**ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య..**

ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పందెం సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా వందకు వంద శాతం ఉత్తీర్ణులు కావాలని, చదువుకొని మంచి డాక్టర్లు, లాయర్లు గా ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలలకు అన్ని రకాలుగా సహకరిస్తుందని అన్నారు.

**చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి:**

ఎన్ఎస్‌యుఐ గోపాల్ పేట్ మండల అధ్యక్షులు జానకిరామ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల పరంగా కూడా జాతీయ స్థాయి వరకు ఎదగాలని, అలాగే ఏదుల గ్రామానికి జాతీయస్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట ఎస్సై శశిధర్ ,ఏదుల మండలం ఎంపీడీవో రఘు రాములు , కానిస్టేబుల్ సహదేవ్, జడ్.పి.హెచ్.ఎస్ ఏదుల ప్రధాన ఉపాధ్యాయురాలు, అధ్యాపక బృందం, ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పందెం సుఖేందర్ రెడ్డి, ఎం ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జానకిరామ్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

# మండల అభివృద్ధిపై అధికారుల సమీక్ష సమావేశం

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

మిడ్జిల్, జూన్ 17 (జనంసాక్షి): మండల. సమగ్రాభివృద్ధికి అవసరమైన పనులపై శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేసి, సమయబద్ధంగా అమలు చేసేందుకు కార్యా చరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధి కారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డితో కలిసి ఆమె వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సాగునీటి, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు, విద్య, వైద్య ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ తదితర శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి ప్రతిపాదనలను సమావేశంలో వివరించారు. ప్రతిపాదిత పనులకు అవసరమైన భూముల లభ్యత, సాధ్యాసాధ్యాలపై కూడా చర్చించారు.

కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామాల్లో చెక్‌డ్యాంలు, వంతెనలు, రహదారులు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, అభివృద్ధికి సంబంధించిన ప్రస్తుత, కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. మిడ్జిల్ మండల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

అలాగే, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మిడ్జిల్‌లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఓ) అధికారులను కోరారు. దీనికి అవసరమైన ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే ప్రతిపాదిత సోలార్ పార్కుకు ఏర్పాటుకుఅవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించాలని మిడ్జిల్ తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మిడ్జిల్ మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ఇందుకోసం అవసరమైన నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మండలం లోని ప్రతి గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

పాత పాఠశాల భవనాల మరమ్మతులు, కొత్త పాఠశాలల నిర్మాణం, ఆరోగ్య కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, వంతెనలు, చెక్‌డ్యాంలకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా బైరంపల్లి, వెలుగోముల, వల్లభరావుపల్లి, సింగందొడ్డి, నెక్కొండ, లింగంపేట్ గ్రామాల్లో వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బీ అధికారులను కోరారు.

బైరంపల్లి, వడియాల గ్రామాల్లో చెక్‌డ్యాంల నిర్మాణం, రాణిపేట-- సింగంపేట, మిడ్జిల్-వెలుగోముల మధ్య బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు అవసరమైన ఇతర ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

మిడ్జిల్ కేంద్రంలో ప్రతిపాదిత విగ్రహం, పార్కు ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించాలని ఎమ్మెల్యే కోరగా, సబ్‌స్టేషన్ ప్రాంతంలో భూమి అందుబాటులో ఉందని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం గా ఉన్నాయని అధికారులు తెలిపారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, గిడ్డంగి, మినీ స్టేడియం, ఇతర ప్రభు త్వ కార్యాలయాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అన్ని అభివృద్ధి పనులకు అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించి, అంచనా వ్యయాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ప్రొబేషనరీ కలెక్టర్ సాయి శివాని, ఆర్.డి.ఓ నవీన్, జెడ్ . పి.సి.ఈ.ఓ, ఇన్‌చార్జి డి. పి .ఓ వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ సంధ్య, మిడ్జిల్ తహసీల్దార్, ఎం.పి.డి.ఓ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుకు ఘన స్వాగతం

**- కోహెడ మాజీ ఎంపీపీ కొక్కుల కీర్తి - సురేష్**



కోహెడ, జూన్ 17 (జనంసాక్షి): హుస్నాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీసభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ ఓటర్ నమోదు కార్యక్రమాలపై అవగాహన సదస్సుకు విచ్చేస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్‌రావుకు కోహెడ మాజీ ఎంపీపీ కొక్కుల కీర్తి - సురేష్ ఆధ్వర్యంలో బస్వాపూర్ గ్రామంలో స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు, ఎంపీపీ మాజీ తిప్పారపు శ్రీకాంత్, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, బి ఆర్ ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఆవుల మహేందర్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక సంఘాలను నిర్మూలించే కుట్ర : నరసింహ





వనపర్తి రూరల్, జూన్ 17, (జనంసాక్షి): దేశంలో కార్మిక సంఘాలను నిర్మూలించేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ఆరోపించారు. బుధవారం వనపర్తి ఆఫీసులో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఏఐటియుసి జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నరసింహ మాట్లాడుతూ.. దశాబ్దాల తరబడి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా చేసి నిర్వీర్యం చేసిందన్నారు. గతంలో ఏడుగురు సభ్యులతో కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే వీలుండేదని, ఇప్పుడు 100 సభ్యులు ఉండాలని నిబంధన పెట్టారన్నారు. ఎన్నికల్లో 51 శాతం ఓట్లు వస్తేనే గుర్తింపు సంఘంగా పరిగణిస్తామనటం విచిత్రంగా ఉందన్నారు. పని గంటలు పెంచారన్నారు. కార్మికుల శ్రమను దోచి సంపన్నులకు పెట్టటమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్మికులను సంఘటితం చేసి వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. ఏఐటీయూసీ వనపర్తి జిల్లా నాలుగవ మహాసభలు పెబ్బేరులో జూలై 30 ,31 తేదీల్లో జరపాలని, ఈనెల 23న సన్నాక సమావేశం నిర్వహించాలన్నారు. ఏఐటీయూసీకి వనపర్తి జిల్లాలో బలమైన నాయకత్వం ఉందని చొరవ తీసుకొని గ్రామాల్లోకి వెళ్లి సంఘాలను నిర్మించి వారి హక్కుల కోసం పోరాడాలి అన్నారు. 30, 31వ తేదీన జరిగే సభలకు పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి విజయవంతం చేయాలన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు కరీంనగర్లో సెప్టెంబర్ 6 7 8 తేదీల్లో జరుగుతాయని పెద్ద ఎత్తున తరలివచ్చేందుకు సిద్ధం కావాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు జిల్లాలో కార్మిక సంఘాల ఏర్పాటు బలోపేతానికి పార్టీ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి మోష, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ కౌన్సిల్ సభ్యులు భాస్కర్ శ్యామ్ రఘు సుందర్ ఖయ్యూం బాలకృష్ణ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్‌కు జర్నలిస్టులు తరలి రావాలి




**సిద్ధిపేట (జనంసాక్షి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు మేరకు ఈ నెల 18న తలపెట్టిన ఛలో హైదరాబాద్‌కు జర్నలిస్టులు తరలి రావాలనీ టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం రోజున జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల18 న ఉదయం 10 గంటలకు రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ కు తరలివచ్చే జర్నలిస్టులతో అసెంబ్లీ వద్ద గల గన్ పార్క్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో జర్నలిస్టులతో పాటు వివిధ పత్రికల నిర్వహకులు, కేబుల్ టీవీ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొనున్నట్లు తెలిపారు. తెలంగాణ జర్నలిస్టుల పట్ల స్వరాష్ట్రంలోనే పాలకుల వివక్ష కొనసాగుతుందని, ముఖ్యంగా చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, గత ప్రభుత్వంలో మాదిరిగానే వివక్ష కొనసాగుతుందని ధ్వజమెత్తారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్‌కు రెండేళ్ళుగా అడ్వర్టైజ్మెంట్ బిల్లులు ఇవ్వలేదని,అడ్వర్టైజ్మెంట్స్ తగ్గించారని అన్నారు. అన్ని మీడియా సంస్థలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు పెంచాలని, ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ టీవి) న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఇంత వరకు సరైన నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నదని, ఈ ధోరణి విడనాడి కొత్త పాలసీతో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై ఈనెల 18న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని కోరారు.

# ప్లాటు అమ్మి మోసగించిన వారిపైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



**బిజినపల్లి జూన్ 17,(జనంసాక్షి):** 2008లో పాలెం గ్రామంలో ప్లాట్ అమ్మి మరల మోసం చేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకొని మాకు తగిన న్యాయం చేయాలని కోరుతూ బుధవారం పోలేపల్లి గ్రామానికి చెందిన బొల్లం లత SI, ఎంపీడీవో కథలప్పకు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ 2008లో ఎస్ వెంకటనారాయణ అనే వ్యక్తి వద్ద పాలెం గ్రామంలో సాదా బైనమా విక్రయం ద్వారా పాలెం గ్రామ శివారులో నీ సర్వేనెంబర్ 24 లో లేఅవుట్ నందు ప్లాట్ కొనుగోలు చేశామని తెలిపారు గత 20 సంవత్సరాలుగా హైదరాబాదులో ఉంటున్నందుకు వెంకటనారాయణ కూతురు అయినటువంటి వరలక్ష్మి మా నాన్న తక్కువ ధరకే ప్లాటుని నాలుగు లక్షలు ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తానని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. మా పెద్దనాన్న వెంకటనారాయణ అతని భార్య శ్యామల కూతురు గడ్డమీది వరలక్ష్మి మరియు ఆమె అన్నదమ్ములు శివ శంకర్ రాజేందర్ కొందరు కలిసి మాకు 2008లో అమ్మిన ప్లాటు అక్రమంగా వరలక్ష్మి పేరుమీద దాన పూర్వకంగా రిజిస్ట్రేషన్ చేశారని అందుకు కాజా పాషా జహంగీర్ అనే వ్యక్తులు సాక్షులుగా సృష్టించి అప్పటి అప్పటి పాలెం గ్రామ సర్పంచ్ సహకారంతో రిజిస్టర్ చేయించారని వాపోయారు వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# విద్యుత్ షాక్‌తో లారీ డ్రైవర్ మృతి



**మక్తల్, జూన్ 17 (జనంసాక్షి):** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని నందినినగర్‌లో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది.మసాలా ప్యాకెట్లతో వచ్చిన లారీపై కప్పిన ప్లాస్టిక్ కవర్‌ను తొలగించే క్రమంలో విద్యుత్ తీగలు తగలడంతో డ్రైవర్ కుర్వ వెంకటేష్ (25) విద్యుత్ షాక్‌తో గుర్రై అక్కడికక్కడే మృతి చెందాడు. తోటి హమాలీలు వెంటనే వెంకటేష్ ను ఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. వివరాల్లోకి వెళితే గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని దౌదర్పల్లి 7వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన కుర్వ వెంకటేష్ గత నాలుగేళ్లుగా లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం గద్వాల్ నుంచి మక్తల్ కు మసాలా ప్యాకెట్ల లోడుతో వచ్చిన లారీ పై కప్పిన ప్లాస్టిక్ కవర్ ను తొలగిస్తుండగా, కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుత్ షాక్ కు గుర్రై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వెంకటేష్ కు భార్యతో పాటు నాలుగేళ్ల చిన్నారి కుమార్తె ఉంది. కుటుంబానికి ఆధారమైన వెంకటేష్ ఆకస్మిక మరణంతో గద్వాల్లోని ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటన స్థానికులను కూడా కలచివేసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చిన్నారుల భవిష్యత్తుకు పునాదులు అంగన్వాడి కేంద్రాలు

## - సర్పంచ్ బాలపోచయ్య



**నంగునూరు, జూన్ 17 (జనంసాక్షి):** చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడి కేంద్రాలు దోహదం చేస్తాయని నంగునూరు సర్పంచి సనాదుల బాల పోచయ్య అన్నారు. నంగునూరు మండల కేంద్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన “అమ్మ మాట – అంగన్వాడి బాట” కార్యక్రమంలో పాల్గొన్నారు. పూర్వ ప్రాథమిక విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించి, చిన్నారుల విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. ఈసీసీఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులతో పాటలు పాడించారు. ఆటలు ఆడించారు. విద్యా సంబంధ కార్యక్రమాలు చేపట్టారు. వారి ప్రతిభను వెలికి తీసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి బాల పోచయ్య మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక, మేధో వికాసానికి అంగన్వాడి కేంద్రాలు పునాది వేస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కోల శ్రీధర్ గౌడ్, అంగన్వాడి టీచర్ సుద్దాల లక్ష్మి, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారులకు విద్యా సామగ్రిని అందజేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శివ్వంపేట, జూన్ 17 (జనంసాక్షి):** ఈ నెల 18 న శివ్వంపేట మండలం చండి, సికింద్లాపూర్, గోమారం 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలకు గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని శివ్వంపేట విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆయా గ్రామాలలో విద్యుత్ లైన్ల వెంట ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరుగుతుంది, కాబట్టి వినియోగదారులు, రైతులు తమకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అటవీ భూమి అక్రమాను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు



**శివ్వంపేట, జూన్17 (జనంసాక్షి):** శివ్వంపేట అటవీ సెక్షన్ దొంతి బిట్ పరిధిలోని జగ్యా తండా వద్ద కొంతమంది గిరిజనులు బుధవారం అటవీ భూమిని అక్రమంగా ఆక్రమిస్తున్నారని వచ్చిన సమాచారం తో నర్సాపూర్ అటవీ రేంజ్ అధికారి దివ్య ఆదేశాల మేరకు ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది అక్కడకు వెళ్లి, గిరిజనులు అటవీ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తుండగా వారిని అడ్డుకొని, వాళ్ళు అటవీప్రాంతంలోకి మళ్ళీ వెళ్ళకుండా అధికారులు దాని చుట్టూ కందకాలు తవ్వించి అటవీభూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి సిద్ధిరాంసింగ్, అటవీ సెక్షన్ అధికారి శ్రీదర్ కుమార్, బీట్ అధికారులు కుమార్, హరిత, శిరీష అలాగే బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు



**పుల్కల్, జూన్ 17 (జనంసాక్షి):** ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో ఆనంద్ మేరీ అన్నారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఉద్యోగుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పై విధంగా మాట్లాడారు. గత కొన్ని ఏళ్లుగా ప్రజలతో మమేకమై పనిచేసే ఉద్యోగులు ఎక్కడికి వెళ్లిన ప్రజలతో కలిసిపోయి పని చేస్తారన్నారు. ఉద్యోగరీత్యా ఉద్యోగులు ఎక్కడికి బదిలీపై వెళ్లిన ప్రజలకు సేవ చేయాల్సిందేనని ఎంపీడీవో ఆనంద్ మేరీ అన్నారు.అనంతరం బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు, వారి స్థానంలో నూతనంగా వచ్చిన ఉద్యోగులకు తోటి ఉద్యోగులు శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేశ్వర్ రెడ్డి,ఎంఈఓ శంకర్,సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**పుల్కల్, జూన్ 17 (జనంసాక్షి):** మండలంలోని మిన్పూర్ తాండ ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ఎంపీడీవో గోపాల్ దంపతులు బుధవారం విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు ఉచితంగా అందజేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, అలాగే ఈ మారుమూల తండాల్లో చదివిన విద్యార్థులు నేడు ఐఐటీలో విద్యను అభ్యసిస్తుండటం జిల్లాలోని అన్ని తండాలకు మిన్పూర్ తాండ ఆదర్శంగా నిలుస్తుందని మండల విద్యాధికారి శంకర్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమున శంకర్, ఏఎపీ చైర్మన్ మంజుల, మాజీ సర్పంచ్ సంగ్య నాయక్, అంగన్వాడి టీచర్ సుగుణ భాయి, వార్డు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 161 జాతీయ రహదారిపై జొన్నల కొనుగోలు కేంద్రంలో లారీలు రాకపోవడంతో రైతుల రాస్తారోకో, నిరసన...



**పెద్ద శంకరంపేట జూన్ 17 (జనంసాక్షి):** పెద్దశంకరపేట పట్టణ సమీపంలోని సబ్ మార్కెట్ యార్డ్ వద్ద జాతీయ రహదారి 161 పై జొన్నల కొనుగోలు కేంద్రంలో జొన్నలకు సంబంధించి లారీలు రావడంలేదని రైతులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు.. జొన్నల కొనుగోలు కేంద్రంలో దాదాపు మూడు రోజులుగా లారీలు రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.. దీంతో ఆగ్రహించిన రైతులు 161 జాతీయ రహదారిపై జొర తట్టు సంచులు కాల్చి దాదాపు 15 నిమిషాల పాటు రహదారిపై నిరసన చేపట్టారు.. సమాచారం తెలుసుకున్న వెంటనే పెట్టే ఎస్సై ప్రవీణ్ రెడ్డి. ఎస్ఐ సంగమేశ్వర్ పోలీస్ సిబ్బంది నేషనల్ హైవే సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చ చెప్పారు.. సంబంధిత పిఏసిఎస్ అధికారులతో చర్చించి వెంటనే లారీల కొరత తీర్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో రైతులు తమ రాస్తారోకో విరమించారు.

## నర్సాపూర్‌లో యూరియా కొరత లేదు

**- ఏఓ దీపిక**



**నర్సాపూర్ జూన్ 17 (జనంసాక్షి) :** నర్సాపూర్ మండలంలో యూరియా కొరత లేదని నర్సాపూర్ మండల వ్యవసాయ అధికారి దీపిక అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ లో 78 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించగా ఈ ఏడాది ఏకంగా 282 మెట్రిక్ టన్నుల అమ్మకాలు జరిగాయని, అంటే మూడున్నర రేట్లు అధికంగా అందించామని తెలిపారు. ప్రస్తుతం యాప్ విధానం ద్వారా రైతులు తమకు అందుబాటులో ఉన్న దుకాణాల్లో సులభంగా యూరియా కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం 20 మెట్రిక్ టన్నుల అందుబాటులో ఉందన్నారు. ఇంకా ఇండెడ్ పెట్టి స్టాక్ తెప్పిస్తున్నామని రైతులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఇంటివద్దనే ఉండి యూరియా యాప్ లో బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని కోరారు.

## అందరి అభీష్టం మేరకే అధ్యక్షుడి ఎంపిక

**- న్యాల్‌కల్‌లో నూతన అధ్యక్షుడు కేబీఆర్‌కు ఘన సన్మానం**



**న్యాల్‌కల్, జూన్ 17, (జనంసాక్షి) :** రెండు దశాబ్దాలకు పైగా పార్టీకి, మండల అభ్యున్నతికి విశిష్ట సేవలు అందించిన తాజా మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని సహకార సంఘాల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మద్దత్తుతో గెలు పొందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభీష్టం మేరకే నూతనంగా న్యాల్ కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొత్తపల్లి భాస్కర్ రెడ్డిని ఎంపిక చేయడం జరిగిందని న్యాల్ కల్ సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి పేర్కొన్నారు. బుధవారం చైర్మన్ స్వగృహంలో స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి మండల పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎంపికైన భాస్కర్ రెడ్డిని ఘనస్వాగతం పలికి సత్కరించారు.

**పార్టీ, మండల అభివృద్దే ప్రధాన లక్ష్యం : మండల పార్టీ అధ్యక్షుడు కె.భాస్కర్ రెడ్డి .......**

ఏర్పాటు చేసిన స్వాగతోత్సవ సన్మాన కార్యక్రమంలో.. నూతనంగా ఎంపికైన ఇందులో పార్టీ అధ్యక్షుడు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. దశాబ్దాల కాలంగా న్యాల్ కల్ మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని, కాంగ్రెస్ హాయంలోనే మండలంలో, ప్రధానంగా న్యాల్ కల్ లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. తాజా మాజీ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధుల అభీష్ట మేరకే నన్ను (భాస్కర్ రెడ్డి) మండల పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం జరిగిందని పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. మండలం, న్యాల్ కల్ అభివృద్ధికి తనవంతుగా చేయూతను అందిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు యూనుస్ ఖాన్, హైమద్, అడివప్ప, శ్రీనివాస్, విజయ్, అంజి, మక్సుద్ అలీ, జమీల్ హహ్మద్, నాగేష్, వీరన్న, నాగేందర్, సత్యప్ప, శివరాం, దుర్గేష్, కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేయని ప్రభుత్వం

**- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**వెల్దుర్తి, జూన్ 17 (జనంసాక్షి):** గత ప్రభుత్వం నిర్వహించిన పల్లె ప్రగతిలో గ్రామాల రూపురేఖలు మారాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలలో కేవలం గ్రామ సభలకు పరిమితం అయ్యి గ్రామాలును ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు.. బుధవారం మాసాయిపేట మండల పరిధిలోని రామంతపూర్ తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, ప్రాథమిక పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు కష్టపడి పండించిన దాన్యమును అమ్ముకోవడానికి నానా ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతన్నలు పడ్డ ఇబ్బందులు వర్ణనాతీతమని ఆమె అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని మండిపడ్డారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ. 20 లక్షలు మంజూరు కావడం జరిగిందని త్వరితగతిన పనులు ప్రారంభించి భవన నిర్మాణం పూర్తి చేయాలని, ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే అన్నారు. రామంతపూర్ తాండ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి రామంతపూర్ తాండా వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. తండాలో ఉన్న సమస్యలను సర్పంచ్ చందర్, ఉప సర్పంచ్ రాజు ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఉచితంగా స్థలమును అందజేసిన ఉపసర్పంచ్ రాజును ఎమ్మెల్యే అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం చవాన్ శారద నర్సింహులు యొక్క ఇందిరమ్మ ఇల్లుని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, స్టేషన్ మాసాయిపేట సర్పంచ్ శ్రీనివాస్, తహసిల్దార్ జ్ఞాన జ్యోతి, ఏ ఈ పవన్, నాయకులు శ్రీనివాస్ నాయక్, మోహన్ రెడ్డి, నర్సింలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు

**పటాన్చెరు, జూన్ 17 (జనంసాక్షి):** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో 2026–27 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవే శాలు కొనసాగుతున్నట్టు బుధవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటన లో వెల్లడించారు. ఒక కీలక విద్యా మైలురాయిగా, విశ్వవిద్యాలయం తన బహుళ విషయక అభ్యాస పర్యావరణ వ్యవస్థను మరింత విస్తరిస్తూ, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించినట్టు తెలియజేశారు. హైదరాబాదు ప్రాంగణం ఈ ఏడాది అనేక కొత్త కోర్సులను ప్రవేశపెట్టిందని తెలిపారు. వాటిలో ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కింద నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఏ బీఈడీ, బీఎస్సీ బీఈడీ; బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సహకారంతో బీబీఏ (ఎంటర్ ప్రెన్యూర్ షిప్); అలాగే బీఎస్సీ మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎంటెక్ రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎం.ఫార్మా (ఇండస్ట్రియల్ ఫార్మసీ – పీసీఐ ఆమోదం పొందాల్సి ఉంది) వంటివి ఉన్నట్టు వివరించారు. ఈ మార్పుచేర్పులు, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ పోకడలు, సామాజిక అవసరాలకు అనుగుణం గా విద్యను తీర్చిదిద్దాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయన్నారు. గీతం ప్రవేశ పరీక్ష (గాట్–2026) ద్వారా గానీ, లేదా టీజీ/ఏపీ ఈఏపీసెట్, ఎన్ సెట్, నాటా, జేఈఈ, సీయూసెట్, క్యాట్,ఇతర గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల ద్వారా కూడా ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. అర్హత పరీక్షలో చూపిన ప్రతిభ, పనితీరు ఆధారంగా, విద్యార్థులు ట్యూషన్ ఫీజు, ఆహారం, వసతిలో వంద శాతం వరకు ఉపకార వేతనాలను (స్కాలర్ షిప్) పొందవచ్చని పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయం నిర్వహించే జాతీయ–స్థాయి ప్రవేశ పరీక్ష (గాట్–2026) జూన్ 28న దేశ వ్యాప్తంగా ఆన్ లైన్ విధానంలో జరగనుందని, దానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 26న అని వెల్లడించారు. గీతం, హైదరాబాద్ ప్రాంగణం తన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, బిజినెస్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ, పబ్లిక్ పాలసీ, కొత్తగా స్థాపించిన స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా వివిధ కోర్సులను అందిస్తోందన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ, ఎంటర్ ప్రెన్యూర్ షిప్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, సైకాలజీ, ఎకనామిక్స్, మీడియా స్టడీస్, టీచర్ ఎడ్యుకేషన్ వంటి పలు అభివృద్ధి చెందుతున్న రంగాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించినట్టు తెలియ జేశారు. గీతం హైదరాబాద్, 350కి పైగా ప్రముఖ నియామక సంస్థలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూ, విభిన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలను అందిస్తోంద న్నారు. ఇతర వివరాల కోసం www.gitam.eduను సందర్శించాలని సూచించారు.

## అప్పాజీపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

**- తీవ్రంగా గాయపడ్డ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్**

**- కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహీనుద్దీన్**





**కొల్చారం, జూన్ 17 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో కొల్చారం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కరీంనగర్ కు చెందిన కనుకుంట్ల లక్ష్మణ్ కొల్చారం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం 2:50 నిమిషములకు లోక్ అదాలత్ డ్యూటీ నిమిత్తం టీఎస్ 02ఈ 26505 హోండా యాక్టివా స్కూటీపై మెదక్ కోర్టు కు వెళుతుండగా అప్పాజీపల్లి గ్రామం నందు హనుమాన్ గుడి వద్ద ఎదురుగా టీవీఎస్ ఎక్సెల్ పై వస్తున్న వెంకటాపూర్ గ్రామానికి చెందిన పెద్దొల్ల భూమయ్య హెడ్ కానిస్టేబుల్ను బలంగా ఢీకొట్టాడు. దీంతో హెడ్ కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ ఘటన స్థలానికి చేరుకొని 108 అంబులెన్స్ సాయంతో క్షతగాత్రులను మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కొల్చారం ఎస్ఐ తెలిపారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ల కోసం జైలుకు వెళ్లిన వ్యక్తి నేను : మంత్రి జూపల్లి కృష్ణారావు

**- నూతన సబ్ స్టేషన్ ఉపకేంద్రం ప్రారంభం**
**- ఇందిరా మహిళా శక్తి ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం**
**- ఎక్స్ రే ల్యాబ్‌ను ప్రారంభించిన మంత్రి**
**- కస్తూర్బా బాలికల పాఠశాలలో మౌలిక వసతుల కోసం శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి**

**వీపనగండ్ల, జూన్ 18(జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు గోపాలదిన్నె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,పురావస్తు,సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం పర్యటించారు.ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ నూతన సబ్ స్టేషన్ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు,గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో రైతుల పంట పొలాల సాగునీరు కోసం విద్యుత్ అధికారులతో గొడవపడి నూతన సబ్ స్టేషన్ల మంజూరుకై జైలుకు వెళ్లిన వ్యక్తిని నేను అని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్ ఇస్తున్నామని,కనురెప్ప వాల్చిన సమయంలో కరెంటు పోకూడదు అనే ఉద్దేశంతో నూతన సబ్ స్టేషన్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈ నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌తో గోపాల్దిన్నె, రంగవరం గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్య ఉండదని అన్నారు.వీపనగండ్ల మండల కేంద్రంలో మహిళా సమాఖ్య సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళా శక్తి ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారుఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఆర్టీసీ బస్సుల నిర్వహణ చేపడుతూ వచ్చే ఆదాయంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు.మహిళలు స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందుతే కుటుంబం,సమాజ అభివృద్ధి,రాష్ట్ర అభివృద్ధి మెరుగుపడుతుందని అన్నారు. మహిళా మండలి సభ్యులను బస్సులు కూర్చోగా మంత్రి జూపల్లి కృష్ణారావు డ్రైవింగ్ చేశారు.అదేవిధంగా మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించి అదనపు మౌలిక వసతుల కోసం అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన, ప్రణాళిక ప్రకారం చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండడానికి క్రీడలు చాలా అవసరమని విద్యార్థులు అందరూ క్రీడల్లో పాల్గొనాలని సలహా ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని ఉన్నత స్థితిలో అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకుందని, ఈ విద్యా సంవత్సరం నుండి కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం, విద్యార్థుల ఆరోగ్యం కోసం ప్రోటీన్స్ తో కూడిన అల్పాహారాన్ని అమలు చేస్తుందని అన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు,తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని సలహా ఇచ్చారు.మండల కేంద్రంలోని ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్ రే ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ విభాగాలను పరిశీలిస్తూ ఆరోగ్య సేవలను అందించడానికి ఆస్పత్రి సిబ్బంది వైద్యులు అన్నివేళలో అందుబాటులో ఉండాలని కోరారు.ఆస్పత్రిలో అందుతున్న సేవలు గురించి ఆసుపత్రి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, వైద్య అధికారి డిఎంహెచ్ఓ చైతన్య గౌడ్, జిల్లా నోడల్ వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, గ్రామ గోపాల్ దీన్నే సర్పంచ్ దొడ్ల కవిత, పార్వతి,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ ఎస్.రవీందర్ రెడ్డి, వల్లభాపురం నారాయణరెడ్డి, ముదిగొండ గోపి,కావలి మహేష్,సంగం వెంకటయ్య,బాలపీరు,వార్డు సభ్యులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.







# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి**
**- మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలి**

**తెలకపల్లి, జూన్ 17,(జనంసాక్షి):** నిరుపేదల సొంతింటి కల సహకారం చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని నాగర్ కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్‌ను సందర్శించి ఐదు సంవత్సరాల బాలుడికి డిపిటి వ్యాక్సినేషన్ అందజేస్తుండగా పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు పూర్తి స్థాయిలో టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన బీరప్ప పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగలు పూర్వీకుల సాంప్రదాయ చిహ్నాలని గ్రామీణ సంప్రదాయాలు మరియు సంస్కృతిని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ,తెలకపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండ పర్వతాలు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ సర్పంచ్ రమణ గౌడ్, మాజీ ఎంపిటిసి జింకల ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు బాల గౌడ్ ,మాజీ డిప్యూటీ సర్పంచ్ బాలయ్య, యువజన నాయకులు ఆంజనేయులు ,మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్న బిసిలరీ యజమాన్యం...

**- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య**

**పటాన్చెరు, జూన్ 17 (జనంసాక్షి):**
బిస్లరీ పరిశ్రమ యాజమాన్యం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న మొండి వైఖరిని వీడకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య హెచ్చరించారు. బుధవారం నాడు ఐడిఏ పాశమైలారంలోని బిస్లరీ కార్మికులు గత ఏడు రోజులుగా చేస్తున్న సమ్మెను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతుం దని, బరితెగించి కార్మికుల పట్ల వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.

యాజమాన్యం మొండి వైఖరి వీడక పోతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతంగా చేస్తామని ఆయన హెచ్చరించారు, చట్టప్రకారం యూనియన్ ఏర్పాటు చేసుకోవడం తప్పు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు, యూనియన్ ఏర్పాటు చేశారని కక్షతోనే యజమాన్యం



ట్రాన్స్ఫర్లు, వేధింపులు, మెమోలు ఇవ్వడం, అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచే స్తుందని ఆరోపించారు.

కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని, ఐక్యంగా ఉండి పోరాడుతనే విజయం సాధిస్తామని ఆయన అన్నారు. కార్మికులందరూ సంఘటితంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్బీ యూనియన్ నాయకులు శ్రీనివాస్, జైపాల్, మహేశ్వర్ రెడ్డి, పార్లే యూనియన్ నాయకులు సంతోష్, సుధాకర్, శ్రీకాంత్,సెవెన్ యూనియన్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిని స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం : సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**- త్వరలోనే ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలోఉచిత ఏ ఐ & టి శిక్షణ తరగతులు**

**- వచ్చే 5 సంవత్సరాల్లో 5,000 మంది యువతకు ఏ ఐ,ఐటి భవిష్యత్ నైపుణ్యాల శిక్షణ లక్ష్యం**


**- అమెరికాకు చెందినసంస్థతో "ఐక్యత ఫౌండేషన్" భాగస్వామ్యం**

**కల్వకుర్తిరూరల్జూ జూన్17 (జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మరో కీలక ముందడుగు వేశారు. విద్య, ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో యువతకు నిరంతరం అండగా నిలుస్తూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,

కల్వకుర్తిని స్కిల్ హబ్ మార్చేందుకు ఐక్యత ఫౌండేషన్ – స్కిల్ ఫ్యాక్టరీ" కార్యక్రమం ద్వారా, ఇప్పుడు భవిష్యత్తు ఉద్యోగ ప్రపంచాన్ని శాసిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీరంగాల్లో కల్వకుర్తి యువతకు అవకాశాలు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్నారు.ఈ క్రమంలో"అమెరికాకు చెందిన ప్రముఖ టెక్నాలజీ సంస్థ Infodat Global Inc, ఐక్యత ఫౌండేషన్ మధ్య భాగస్వామ్యంతోకల్వకుర్తి నియోజకవర్గ యువత కోసం ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

**ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ..** ఈ కార్యక్రమం ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో 5,000 మంది యువతకు AI, IT,Data Analytics, Digital Technologies,Software Skills,భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలపై శిక్షణ అందించడమే లక్ష్యంగా నిర్ణయించామని, ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగం వేగంగా మారుతోంది. ఒకప్పుడు డిగ్రీ ఉంటే ఉద్యోగం దొరికే పరిస్థితి ఉండేది,కానీ నేడు నైపుణ్యాలే ఉద్యోగాలకు ప్రధాన అర్హతగా మారాయి. ముఖ్యంగా ఏఐ మిషన్ లెర్నింగ్ డేటా సెన్స్ క్లౌడ్ కంప్యూటర్ సైబర్ సెక్యూరిటి రంగాల్లో నైపుణ్యం కలిగిన వారికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి,అయితే గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేక మంది యువతలో ప్రతిభ ఉన్నప్పటికీ, సరైన శిక్షణ, మార్గదర్శకత్వం మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన అవకాశాలు లేక వెనుకబడుతున్నారు,ఈ పరిస్థితిని మార్చాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువస్తున్నామని,ఈ కార్యక్రమం ద్వారా యువత కేవలం శిక్షణ పొందడమే కాదు,భవిష్యత్తు ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధమయ్యే అవకాశం కూడా పొందనున్నారు,ఏఐ,ఐ టిరంగాల్లో ప్రాథమిక,ఉన్నత స్థాయి అవగాహన, ఉద్యోగాలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు,కమ్యూనికేషన్ మరియు ఇంటర్వ్యూ స్కిల్స్,డిజిటల్ టూల్స్ వినియోగంపై అవగాహన,జాతీయ,అంతర్జాతీయ కంపెనీల అవసరాలకు అనుగుణమైన శిక్షణ, ఫ్రీలాన్సింగ్, రిమోట్ వర్క్ అవకాశాలపై మార్గదర్శకత్వం, స్టార్టప్‌లు మరియు స్వయం ఉపాధిపై అవగాహన,కెరీర్ గైడెన్స్ మరియు మెంటరింగ్, వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించనున్నామని, గ్రామీణ యువతకు గ్లోబల్ అవకాశాల కల్పన.

నేటి డిజిటల్ ప్రపంచంలో ఒక గ్రామంలో ఉన్న యువకుడు కూడా ప్రపంచంలోని ప్రముఖ సంస్థలకు సేవలు అందించే అవకాశం ఉంది,సరైన నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం,కమ్యూనికేషన్ సామర్థ్యం ఉంటే అంతర్జాతీయ స్థాయి ఉద్యోగాలు,రిమోట్ వర్క్ అవకాశాలు సాధించడంసాధ్యమే,ఈ వాస్తవాన్ని గుర్తించి కల్వకుర్తియువతను కూడా ప్రపంచ స్థాయి పోటీలో నిలబెట్టాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలుపుతూ,యువత సాధికారతే లక్ష్యంగాఉచిత పోలీస్ శిక్షణ కేంద్రాలు,స్టడీ మెటీరియల్ పంపిణీ,కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అనేక కార్యక్రమాల ద్వారా ఇప్పటికే వేలాది మంది యువతకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా అండగా నిలుస్తున్నామని, ఇప్పుడు భవిష్యత్తు తరాలకు అత్యంత అవసరమైన టెక్నాలజీ ఆధారిత నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు,ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్, కార్పొరేట్ మరియు అంతర్జాతీయ రంగాల్లో కూడా కల్వకుర్తి యువత రాణించాలనే దూరదృష్టితో ఈ భాగస్వామ్యం ఏర్పడిందని,కల్వకుర్తిని స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంగాఈ కార్యక్రమం కేవలం శిక్షణ మాత్రమే కాదు,నైపుణ్యాలు కలిగిన యువతను తయారు చేసి, కుటుంబాల ఆర్థిక స్థితిని






మెరుగుపరచడం, ఉపాధి అవకాశాలను పెంచడం, కల్వకుర్తిని భవిష్యత్తులో ఒక **"స్కిల్&టెక్నాలజీ హబ్"** గా తీర్చిదిద్దడం నా ప్రధాన ఉద్దేశ్యం, యువతకు సరైన నైపుణ్యాలు, సరైన అవకాశాలు అందించడం మన బాధ్యత, కల్వకుర్తి యువత ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే Infodat Global Inc వంటి అంతర్జాతీయ సంస్థల సహకారాన్ని తీసుకొస్తున్నాం. రాబోయే ఐదు సంవత్సరాల్లో 5 వేల మంది యువత జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ భాగస్వామ్య కార్యక్రమంలో ఇన్ఫోడాట్ ఇంటర్నేషనల్ ఐఎన్సి, ఫౌండర్, సీఈఓ. మల్లారెడ్డి మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజక వర్గ యువతకు ప్రపంచ స్థాయి సాంకేతిక నైపుణ్యాలు అందించి, అంతర్జాతీయ ఉపాధి అవకాశాలకు వారిని సిద్ధం చేయాలనే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి ఆలోచనకు మేము కూడా తోడ్పాటును అందించేందుకు ఐక్యత ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నామని,గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం ద్వారా భవిష్యత్ తరాలకు మెరుగైన అవకాశాలు కల్పించవచ్చని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు,ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఇన్ఫో డాట్ గ్లోబల్ ఐ ఎన్ సి, ఫౌండర్,సీఈవో ఎం. మల్లారెడ్డి,సంస్థ ప్రతినిధుల బృందం,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలి

**- అంగన్వాడీలు , ప్రాథమిక పాఠశాలల బలోపేతం కావాలి**

**- విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**నర్సాపూర్ జూన్ 17 (జనంసాక్షి):** ప్రాథమిక పాఠశాలల అంగన్వాడీలు మరింత బలోపేతం కావాలని, అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ,ప్రాథమిక పాఠశాలలను డిఆర్డిఓ, డీఈవో ,డిడబ్ల్యూఓ, గ్రామ సర్పంచ్ తో కలిసి సందర్శించారు. జిల్లా కలెక్టర్ అంగన్వాడి కేంద్రంలోనీ చిన్నారులతో ముచ్చటించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలలు మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు అంగన్వాడిలలో , ప్రీ స్కూల్స్ లో,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్,విద్యుత్ లతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు.

అంగన్వాడీలలో, ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచాలని, తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపకుండా ,ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలన్నారు. అంగన్వాడి టీచర్లు , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో విద్యార్థుల వయస్సును బట్టి అంగన్వాడి, ప్రాథమిక పాఠశాలలో నమోదు చేయించాలని అధికారులు ఆదేశించారు. అంతకుముందు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, ఏఎంఓ సుదర్శన్ మూర్తి , ఎంఈఓ తారా సింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ సమరశీల పోరాటాలు

**- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్**

**- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టండి**

**- సీపీఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి**




**సిద్దిపేట బ్యూరో, జూన్ 17 (జనంసాక్షి) :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను పోరాటాల ద్వారా కార్మిక వర్గం త్రిప్పికొట్టాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎస్ బాలరాజ్, సీపీఐ మాజీ శాసనసభాపక్ష నేత చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా ఏఐటీయూసీ 4వ మహాసభల సందర్భంగా మాడ్రన్ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ నుంచి కొత్త బస్టాండ్ శక్తి గార్డెన్ వరకు ఏఐటీయూసీ శ్రేణులు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం శక్తి గార్డెన్లో జరిగిన మహాసభలకు జిల్లా అధ్యక్షులు ఆది రంగారెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిన ఏఐటీ యూసీ కార్మికవర్గ లోకం కోసం నాటినుండి నేటి వరకు అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ ఏఐటీయూసీ అని అన్నారు. కార్మికులకు కనీస వేతనం, ఎనిమిది గంటల పని, విధానాన్ని పోరాటం చేసి సాధించిందన ఘనమైన చరిత్ర ఏఐటీయూసీకే దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పథకాలను పెట్టి రాష్ట్ర ప్రభుత్వంపై బలవంతంగా రుద్దడం సమంజసం కాదన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కోసం ఆనాడు కమ్యూనిస్టు పార్టీగా పోరాడి చట్టాన్ని తీసుకొచ్చిందని, నేడు బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించాలని కుట్రతో కేంద్ర ప్రభుత్వం వీబీజీ రామ్‌జీ పథకం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని దీంతో ఉపాధి కూలీలకు ఫోటో క్యాప్చర్ పెట్టి ఇబ్బందు లకు గురి చేస్తుందన్నారు. కేంద్రం గతంలో 90శాతం చెల్లించేది, ఈ పథకంతో రాష్ట్ర ప్రభుత్వం 40శాతం భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్మికులకు శాపంగా మారిన రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలు, వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ప్రజలను రైతులను కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పెట్రోల్, డిజిల్ రేట్లను రోజురోజు పెంచుతూ సామాన్య మధ్యతరగతి ప్రజలపై అధిక భారం మోపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు కనుకుంట్ల శంకర్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపి మల్లేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శివలింగు కృష్ణ, తవుసుపల్లి బిక్షపతి, కర్నాల చంద్రం, పిట్ల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## దానంపల్లి మహిళా సంఘాల్లో భారీ కుంభకోణం

**- బ్యాంకు ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించిన మహిళలు**

**- రూ. కోటి పైనా స్వాహా చేసినట్లు ఆరోపణ**

**చేర్యాల, జూన్16 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని దానంపల్లి గ్రామ మహిళా సంఘాల సీఏలు, గ్రామైక్య సంఘం సీసీ కలిసి భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ చేర్యాల మండల కేంద్రంలోని ఎస్ బీఐ ఎదుట జాతీయ రహదారిపై మహిళా సంఘాలు రోడ్డుపై బైఠాయించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. దానంపల్లి సీఏ లింగాల మమత, గుర్జకుంట సీఏ పాముల రాధిక, గ్రామైక్య సంఘాల సీసీ మాదాసు దేవయ్య లు కలిసి అధ్యక్ష కార్యదర్శులు, సభ్యుల ప్రమేయం లేకుండా నిరక్షరాస్యులైన మహిళల సంతకాలు ఫోర్జరీ చేసి, మరికొన్ని గ్రూపుల్లో లోన్ లు మంజూరు చేస్తామని పెద్ద మొత్తంలో డ్రా చేసుకొని కొంతమేరకే ఇచ్చినట్లు ఆరోపించారు. ఇలా 23 మహిళా సంఘాల నుంచి ఒక్కో సంఘానికి కొన్ని లక్షల చొప్పున డ్రా చేసి సుమారు రూ. కోటి 20 లక్షల కుంభకోణానికి పాల్పడ్డట్లు తెలిపారు. వారిపై కఠిన చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేసి, భాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సంఘటనా స్థలానికి చేర్యాల ఎస్ఐ గూడ అపూర్వరెడ్డి చేరుకొని బ్యాంకు మేనేజర్ సంబంధిత అధికారులతో మాట్లాడించారు. న్యాయం జరిగే విధంగా కృషి చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.